


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

గురువారం 08 జనవరి 2026

పేజీలు - 08


# దొంగలు బాబోయ్

# దొంగలు



- ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా దుండగుల చోరబాటు
- ఎంపీడీవో కార్యాలయం తర్వాత తహసిల్దార్ కార్యాలయంలోనూ చోరబాటు
- సీసీ కెమెరాలు లేకపోవడం పోలీసులకు సవాల్ మందుబాబుల పనా? దొంగల పనా? ఇంటి దొంగల పనా?

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా దొంగలు తెగబడటం కలకలం రేపుతోంది. మంగళవారం రాత్రి ఎంపీడీవో కార్యాలయంలో దొంగతనానికి పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు, అదే రాత్రి లేదా సమీప సమయంలో తహసిల్దార్ కార్యాలయంలోనూ చొరబాటుకు ప్రయత్నించారు. మొదట ఎంపీడీవో కార్యాలయంలో రెండు గదుల తాళాలను పగులగొట్టి బీరువాలను తెరిచిన దుండగులు, అక్కడ నుంచి మరో ప్రభుత్వ కార్యాలయంపై దృష్టి సారించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రస్తుతానికి ఎంపీడీవో కార్యాలయంలో ఏ వస్తువులు లేదా నగదు మాయమైనట్లు నిర్ధారణ కాలేదు. దస్త్రాలు ఏమైనా మాయమయ్యాయా అనే అంశంపై అధికారులు ఇంకా లెక్కలు పరిశీలిస్తున్నారు.

**దస్త్రాలే లక్ష్యమా? అన్న అనుమానాలు**

ఈ ఘటనలో కీలకమైన ప్రభుత్వ దస్త్రాలు ఏమైనా మాయమయ్యాయా? అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బీరువా లోని కొన్ని ఫైళ్లను చెల్లాచెదురుగా పడేసిన ఆనవాళ్లు కనిపించడంతో అధికారులు దస్త్రాల లెక్కలు పరిశీలిస్తున్నారు. పూర్తి తనిఖీ తర్వాతే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**తాళం లేని తలుపే ప్రవేశ మార్గం**

ఎంపీడీవో కార్యాలయ ఉత్తర వైపున ఉన్న ఒక డోర్‌కు తాళం వేయకపోవడంతో అదే మార్గంగా దుండగులు లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక అంచనా. భద్రతా లోపాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సీసీ కెమెరాలు లేవు దర్యాప్తుకు అడ్డంకి**

ఎంపీడీవో కార్యాలయంలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దుండగుల కదలికలపై ప్రత్యక్ష ఆధారాలు లభించక, ఇది పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. దర్యాప్తు పూర్తిగా పరోక్ష సమాచారం, అనుమానాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**మూడు కోణాల్లో పోలీసుల దర్యాప్తు**

ఈ వరుస ఘటనలపై పోలీసులు మూడు కోణాల్లో విచారణ చేపట్టారు. రాత్రివేళ మద్యం సేవించి చేసిన మందుబాబుల అల్లరా? ముందస్తు సమాచారం తో వచ్చిన పక్కా దొంగల పనా? కార్యాలయ వ్యవహారాలపై అవగాహన ఉన్న ఇంటి దొంగల ప్రమేయమా? అన్న అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు. ..మిగతా 2పేజీలో

# ఘనంగా కామధేను అవార్డ్స్

**అవార్డులు అందుకున్న వివిధ రంగాల ప్రతిభావంతులు**





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మరియు ప్రైమ్ నైన్ టీవీ ఆధ్వర్యంలో తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన కామదేను 2025 అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొని వివిధ రంగాలలో ప్రతిభప్రదర్శించిన మహోన్నత వ్యక్తులకు అవార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ హాస్యనటులు పద్మశ్రీ బ్రహ్మానందం, భీవైయం పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్,తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాస్, ..మిగతా 2పేజీలో

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి
# అధికారులు కృషి చేయాలి

- జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవిత
- 11, 12, 13 తేదీల్లో జిల్లాలో జరిగే "గండికోట ఉత్సవాల' పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల క్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షమ శాఖ, చేనేత జౌళి శాఖా మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు డిసి గోవింద రెడ్డి, రామసుబ్బారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నాయరణ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, అప్కాబ్ (డిసిసిబి) చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, పలు కార్పోరేషన్‌ల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు.. ..మిగతా 2పేజీలో

## ట్రాక్టర్ - బైక్ ఢీ..
# ఒకరి మృతి



**సత్వర చర్యతో ట్రాఫిక్ క్లియర్ - ఎస్ఐ శివ నాగిరెడ్డి**

వల్లూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై గోటూరు గ్రామం నుంచి ఆయిల్ మిల్లుల సమీపంలో బుధవారం సాయంకాల సమయాన జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు మృతి చెందాడు, కమలాపురం వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం, కడప వైపు నుంచి కమలాపురం వైపు వెళుతున్న ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి కాలు విరిగి, తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందడు, ..మిగతా 2పేజీలో

## అంతరాష్ట్ర నకిలీ నోట్ల చలామణి
# ముఠా అరెస్ట్



**రూ.2.10 లక్షల దొంగనోట్లు,6 సెల్ ఫోన్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి మహేంద్ర**

**మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్:** నకిలీ నోట్ల చలామణికి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను మంగళవారం ముదివేడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 2.10 లక్షలు దొంగనోట్లు,6 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ మహేంద్ర సమక్షంలో అరెస్ట్ చూపారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర,రూరల్ సీఐ రవినాయక్,ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 9 మంది ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లను చలామణి చేస్తుండేవారన్నారు. కర్ణాటక రాష్ట్రం బెల్గాంకు చెందిన మహమ్మద్ ..మిగతా 2పేజీలో


# ట్రాక్టర్ - బైక్ ఢీ.. ఒకరి మృతి

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందుకున్న వెంటనే వల్లూరు ఎస్ఐ శివ నాగిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షంచి జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను సత్వరంగా క్లియర్ చేశారు, ఆయన వేగవంతమైన చర్యలతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ తప్పినట్లు స్థానికులు తెలిపారు, మృతుడు కడప ఎర్రముక్కాయిపల్లి వాసిగా ప్రాథమిక సమాచారం అందిందని పోలీసులు తెలిపారు, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి సంఘటన స్థలాన్ని పరిశీలించారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కి తరలించి, ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## అంతరాష్ట్ర నకిలీ నోట్ల చలామణి ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)



జుబేర్ మకందర్, హైదరాబాద్ మాణిక్యరెడ్డి, సుమన్,సైమన్, రమణప్ప సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, పేరూరు గ్రామానికి చెందిన వెంకటేష్, కుర బల కోట మండలం అంగళ్లుకు చెందిన రమణప్పలు ఏ1 ముద్దాయి నుంచి 1:2 నిష్పత్తిలో అనగా రూ.లక్ష ఒరిజినల్ నోట్లకు రూ.2 లక్షలు నకిలీ నోట్లు తీసుకునేవారు.ఆ నకిలీ నోట్లను జనావాస ప్రాంతాల్లో చలామణి చేసేవారు.ఈ క్రమంలో 9 మంది నిందితులు కురబలకోట మండలం,దొమ్మన్నబావి వద్ద నోట్ల చెలామణి కోసం ప్రణాళిక రచించేందుకు మంగళవారం గుమికూడారు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ రవినాయక్,ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు,క్రైమ్ పోలీసులు ప్రసాద్,చక్రపాణి తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి దాడి చేసి నిందితులను పట్టుకున్నారు.వీరిలో ఎ1,ఎ4,ఎ6 నిందితులు పరారు కాగా,ఆరు మంది పట్టుబడ్డారు.నిందితుల వద్ద నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని,విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.పరారీలో ఉన్న ముగ్గురు ముద్దాయిల కోసం గాలింపు చేస్తున్నామని త్వరలో వారిని పట్టుకుని అరెస్ట్ చేసి కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని డీఎస్పీ వెల్లడించారు.

# ఘనంగా కామధేను అవార్డ్స్

(మొదటి పేజీ తరువాయి)



పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి ,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్ ,తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, మరియు ప్రైమ్ నైన్ ఛానల్ అధిపతులతో పాటు పాల్గొనడం జరిగింది.

## త్యాగరాజస్వామి ఆరాధనా మహెూత్సవం



**ప్రొద్దుటూరు, మేజం న్యూస్:** నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు శేషన్న, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో త్యాగరాజస్వామి ఆరాధనా మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని కొలువు దీర్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. దారి వెంబడి భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతి ఇచ్చారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకలో వెంకటేశ్వరుని వేషధారణ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం పెద్దలు, నాయీబ్రాహ్మణులు, సంగీత కారులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో.. అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై దాదాపు అన్నింటినీ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్రంలోనేమోకా ప్రధాన హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా అడుగులేస్తున్నామన్నారు. అందుకు సంబంధించిన అన్ని రకాల వనరులు మనకు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గం కూడా జిల్లాలో విలీనం కావడంతో 40 మండలాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా మారిందన్నారు. జిల్లాలో ప్రధానంగా చీనీ, అరటి, పసుపు, పలు రకాల పూల తోటలు, కూరగాయలు విస్తారంగా సాగు చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో మామిడి పంట కూడా విస్తారంగా సాగులో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయన్నారు. చీనీఉద్యాన పంటల సాగు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రూ.40,000-50,000 సబ్సిడీ (10% మాత్రమే చెల్లించాలి), ప్లాంటేషన్ పంటలకు (చీనీ, బత్తాయి, నిమ్మ, మామిడి) మొదటి 3 సంవత్సరాలు 90% సహాయం అందిస్తున్నామన్నారు. జిల్లాలో పల్లె పండుగ ద్వారా సాంక్షన్ అయిన పనుల్లో గ్రామీణ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, స్మశానాల ప్రహరీలు వంటి నిర్మాణాలను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. అధిక మొత్తంలో మెటీరియల్ కాంపోనెంట్స్ ను వినియోగిస్తూ.. అన్ని రకాల ప్రాధాన్యత పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ( గ్రామీణ్ ) విబి-జీరామ్‌జీ - 2025" పథకం ద్వారా.. అత్యంత ప్రయోజనకరమైన అవకాశాలను అమలు చేయడంన్ జరుగుతుందన్నారు. గతంలోని ఎన్ఆర్ ఈజిస్ పథకంలో చేపట్టిన పనులను మరింత అడ్వాన్స్ ప్రయోజనాలను కల్పిస్తూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి పరంగా మరింత ఆర్థిక బలోపేతం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళుతున్నాయన్నారు. ఇకమీదట 125 రోజుల ఉపాధి హామీపథం ను అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ నీటిసరఫరా శాఖ నుండి చేపట్టిన జల్ జీవం మిషన్ ప్రాజెక్టు పనులు 100% పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా.. చర్యలు చేపడుతున్నాం అన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి.. పెండింగ్ లోవున్న అన్ని రకాల అం



శాలను ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ విచారణ పూర్తి చేసిన తర్వాతే.. చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షంచడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో వ్యవసాయ సాగు విషయంలో జిల్లా రైతుల్లో కొంత అభద్రతా భావం నెలకొందని తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీస్తుళితే... జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలో నీటిని నిల్వచేసుకుని కడప జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సవిత స్పందిస్తూ... ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రధాన్యతతో కార్యాచరణకు సంసిద్ధతలో ఉన్నారని గుర్తు చేశారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... జిల్లాలో చాలా మంది అనర్హులు కుడా వికలాంగుల పెన్షన్ భృతిని పొందుతున్నారని.. అయితే అర్హతలు ఉంది కూడా చాలా మంది ప్రభుత్వ పెన్షన్ సదుపాయాన్ని పొందలేక పోతున్నారని.. సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయమై మరోసారి పునః పరిశీలి రీ-వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. అత్యధికంగా పాల ఉత్పత్తులు ఉన్న పెండ్లిమర్రి మండలంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను చూడాలని జిల్లా.కలెక్టర్ కు తెలిపారు. రెవెన్యూ భూముల అన్యాక్రాంతంపై భూముల రికవరీ అయితే జరుగుతోందని.. అయితే అన్యాక్రాంతానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని.. అపుడే వారికి భయం వుంటుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

గండికోట ఉత్సవాలపై పోస్టర్, వీడియో ఆవిష్కరణ..

ఈ నెల 11, 12, 13వ తేదీల్లో గండికోట పర్యాటక క్షత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలకు సంబంధించి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గండికోట ఉత్సవాలు మన జిల్లా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే వారసత్వ పండుగ అన్నారు. ఈ మూడురోజుల మహెూత్సవంలో మన జిల్లా సంస్కృతి, కళలను ప్రపంచ ప్రఖ్యాతం చేసేలా.. అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని.. ఈ ఉత్సవాలను రాష్ట్రస్థాయి పండుగగా, మన ప్రాంత ఉత్సవంగా... అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ... విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్.. దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

**తహసిల్దార్ కార్యాలయంలోనూ దొంగతనం**

ఒంటిమిట్ట తహసిల్దార్ కార్యాలయంలో కూడా దొంగల చొరబాటు కలకలం రేపింది. కార్యాలయంలోని బాత్రూం వెనుక భాగంలో ఉన్న వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలను తొలగించిన దుండగులు, అదే మార్గంగా లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో లోపలికి ప్రవేశించిన వ్యక్తికి గాయాలైనట్లు సమాచారం. బాత్రూంలో రక్తపు మరకలు స్పష్టంగా కనిపించడంతో దొంగలకు గాయాలు తగిలినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఇది దర్యాప్తులో కీలక ఆధారంగా మారే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సిఐ నరసింహారాజు, ఎస్ఐ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సమగ్ర విచారణకు శ్రీకారం చుట్టారు. రక్తపు మరకల ఆధారంగా దుండగుల ఆచూకీ గుర్తించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. క్లూస్ టీం ను రంగంలోకి దించారు.



**ప్రజల్లో భయాందోళన**

ఒకే రాత్రిలో లేదా సమీప సమయంలో రెండు ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగతనాలకు ప్రయత్నం జరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ప్రభుత్వ కార్యాలయాలకే భద్రత లేకపోతే తమ ఇళ్లు, దుకాణాల పరిస్థితి ఏమిటన్న భయం వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి గస్తీని పటిష్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు దివంగత దూలం వెంకటరమణ 25వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య దూలం రాజేశ్వరి ఆర్థిక సహాయముతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత దూలం రాజేశ్వరి మాట్లాడుతూ ఈ రోజు నా భర్త కీ.శే. దూలం వెంకటరమణ వర్ధంతి సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో బండపల్లి దగ్గర ఉండే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి, దాత కుటుంబ సభ్యులు వంశీకృష్ణ, భారతి, దేవకృతిక,వెంకట కృష్ణ సాకేత్, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అనురాధ

### రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వాల్మీకి సంఘం అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలిగా తిక్కలగుట్ట అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు తెలిపారు.బుధవారం స్థానిక వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం నేతలతో సుదీర్ఘమైన చర్చ అనంతరం అనురాధను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సంఘం నాయకులు తెలియజేశారు.ఈ మేరకు సంఘం నాయకులు అనురాధకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం బలోపేతానికి కృషిచేయాలని కోరారు.అనురాధ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు,సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు,సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు.ఈ పదవి తన బాధ్యత ని పెంచిందని,వాల్మీకుల ఐక్యతకు అలుపెరుగని కృషిచేస్తానని వెల్లడించారు.

# మంత్రి సబితమ్మకు ఘన స్వాగతం



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మరియు చేనేత ఉ జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మకు ఘన స్వాగతం పలికిన సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల చేనేత కార్మికులు కడప చెన్నై జాతీయ రహదారి మాధవరం ఆస్పత్రి వద్ద మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికి సాల్వాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో అభినందనలు తెలిపారు అనంతరం సిద్ధవటం, ఒంటిమిట్ట మండల చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను మంత్రి సవితమ్మ దృష్టికి తీస్తుళ్లారు త్రాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో ట్యాంక్ నిర్మించాలని వారు తెలియజేశారు అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము స్థలమును అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మంత్రి వర్యులకు వినతి పత్రం అందచేశారు, ఈ కార్యక్రమంలో చిన్నం సుబ్బరాయుడు, పుత్తబాబు, బొడిచర్ల శ్రీనివాసులు, సామా శ్రీనివాసులు, శ్రీహరి, తదితరులు చేనేత కార్మికులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభ్యున్నతికి కీలక అడుగు

## ముక్కా రూపానంద రెడ్డి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరుకు కూటమి చారిత్రాత్మక న్యాయంకోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కి ప్రజల తరఫున కృతజ్ఞతలు ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. శ్రీ వెంకన్న సన్నిధికి కోడూరు చేర్చినందుకు చంద్రబాబు అభివృద్ధి నిర్ణయానికి రూపన్న, ప్రజలు కృతజ్ఞతల వెల్లువెత్తుతున్నాయి. కోడూరు అభ్యున్నతికి కీలక అడుగు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజల పక్షన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు. రైల్వే కోడూరు భవిష్యత్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడానికి పలు అభివృద్ధి పనుల పై సీఎం కి ముక్కా రూపానంద రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో భాగంగా చేర్చి, వెంకన్న స్వామి సన్నిధికి మరింత చేరువ చేసే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కోడూరు ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మంగళవారం విజయవాడ నందు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రైల్వే కోడూరులో ప్రస్తుతం చేపడుతున్న భవిష్యత్తులో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ముఖ్యమంత్రులకు విన్నవించారు. మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ అంశాలకు సంబంధించిన వినతిపత్రాన్ని కూడా ముఖ్యమంత్రికి సమర్పించారు. నియోజకవర్గ అభ్యున్నతికి అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# రాయచోటి జిల్లా సాధించే వరకు పోరాటం

### రాయచోటి జిల్లా చిత్రపటాన్ని ప్రారంభించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెడ్డి కుమార్

### రాయచోటి జిల్లా చేయాలని హోరెత్తిన నినాదాలు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని రద్దుచేసి ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి 14 మండలాల కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ప్రకటించాలని రిటైర్డ్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రెడ్డి కుమార్ అన్నారు. రాయచోటి జిల్లా చిత్రపటాన్ని ఆవిష్కరించడానికి అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం మేజిస్ట్రేట్ రెడ్డి కుమార్ పాల్గొని జిల్లా చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని మార్చే ప్రసక్తి లేదని గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మకాన్ని పెంచుకొని వివిధ రకాల పెట్టుబడులు రాయచోటి కేంద్రంలో పెట్టుకున్నారని దీనితో అన్ని రంగాల ప్రజలు చుట్టుపక్కల మండలాలవాసులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడిందని, ప్రభుత్వం చేసిన ఈ తప్పును సరిదిద్దుకోడానికి రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాల్సిందే నని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రిటైర్డ్ ఎంఈఓ రెడ్డన్న మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలు పాటు కొనసాగిన జిల్లా కేంద్రాన్ని రద్దుచేసి చరిత్ర ఎక్కడ లేదని, మదనపల్లె జిల్లా చేయడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అయితే రాయచోటి ప్రత్యేక జిల్లా చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి కేంద్రంగా ఉన్న 14 మండలాలలో ఎక్కడా లేని ఆర్థిక వెనుకబాటు సామాజిక వెనుకబాటుతనం ఉందని రాయచోటి జిల్లా కేంద్రం చేసి ఈ మండలాలు అన్నిటిని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయ వాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, పౌర హక్కుల సంఘం నాయకులు రెడ్డయ్య రవిశంకర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు హరిబాబు,రామచంద్ర రజకసంగం నాయకులు రమేష్, శ్రీనివాసులు. వడ్డెర విద్యావంతుల వేదిక జీవానందం, చల్లా రెడ్డెయ్య, చంద్రశేఖర్ భారత న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్, ఐఎల్ నాయకులు నాగముని హొమయున్ రవిశంకర్, జగదీష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నాయకులు కోటేశ్వరరావు, లంబాడి నాయకులు శంకర్నాయక్, టీడీపీ రమణ, కాంగ్రెస్ నాయకులు చెన్నకృష్ణ, బాస్ నాయకులు తాతయ్య, ఎంఐఎం నాయకులు ఖాదర్ బాషా, విశ్రాంత ఉద్యోగులు రామచంద్ర బసిరెడ్డి, శ్రీనివాసులు, మేక రామచంద్ర రోశయ్య పి కృష్ణయ్య, జకరయ్య, టీవీ రమణ జనసేన నాయకులు రామా శ్రీనివాస్, బి ఆర్ఎస్ నాగార్జున, బి వి జి రామ్ జి చైర్మన్ రామచంద్రయ్య, పి వెంకట రమణ,బి వెంకటరమణ చిన్న లక్ష్మన్న, నాగయ్య, రవి.శ్రీరాములు, మరియు జిల్లాసాధన కమిటీ సభ్యులు,రాయచోటి ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రాణకవచం...నిర్లక్ష్యం మృత్యుపాశం

### హెల్మెట్ ధరించకపోవడమే రోడ్డు ప్రమాదాలు కారణం

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి




**మదనపల్లె,మేజర్న్యూస్ :** హెల్మెట్ ప్రాణకవచం,నిర్లక్ష్యం మృత్యుపాశం.వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని భారంగా భావించకూడదని,అది మీ కుటుంబానికి ఇచ్చే భరోసా అని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు.బుధవారం మదనపల్లె పట్టణంలోని మిషన్ కాంపౌండ్ వద్ద నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ హెల్మెట్ ధరించి మిషన్ కాంపౌండ్ నుండి చౌడేశ్వరి సర్కిల్ వరకు బైక్ నడిపి ప్రజల్లో స్ఫూర్తి నింపారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తే,70 శాతం మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లే సంభవిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయన్నారు.వాహనం నడిపేవారితోపాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం వల్ల సంపూర్ణ రక్షణ లభిస్తుందని వివరించారు. మద్యం సేవించి వాహనంనడపడం,మైనర్లకు వాహనాలు ఇవ్వడం,ట్రిపుల్ రైడింగ్ వంటివి చట్టరీత్యా నేరమని తెలిపారు కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి,డీఎస్పీ మహేంద్ర,ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు,ఎంవిఐ దినేష్ చంద్ర,ట్రాఫిక్ సీఐ గురునాథ్,సీఐలు మహమ్మద్ రఫి,రాజారెడ్డి,కళా వెంకటరమణ,ఎస్ఐ.లు,పోలీస్ సిబ్బంది,పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మరియు సిబ్బంది,చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి,అపుస్మా ప్రతినిధులు రఘునాథ్ రెడ్డి,శ్రీనివాసులు నాయుడు,రామకృష్ణా రెడ్డి,శ్రీనివాస రావు,కృష్ణప్ప,శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ డైరెక్టర్ అజయ్ కుమార్,విద్యార్థినీ,విద్యార్థులు,అమ్మ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మడక సుబ్రహ్మణ్యం ప్రజలు పాల్గొన్నారు.

# పందెంకు సై అంటున్న కోడి పుంజులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరు వారపు సంతలో ప్రతి ఆదివారం పందెం కోళ్ల తో పాటు పెట్ట కోళ్ల వ్యాపారం జోరుగా సాగుచున్నది. సంవత్సరానికి మునుపు అబశ్రీశ్రీ ఇక్కడ కోళ్ల వ్యాపారం జరిగేది కాదు. సుమారు పది గ్రామాల నుంచి కోళ్లను తెచ్చి మార్కెట్ కమిటీలో జరిగే గొర్రెల పొటెండ్ల సంతలో అమ్మకాలు చేసేవారు. ఈ వ్యాపారం క్రమేపి అబశ్రీశ్రీ పెరగడంతో మార్కెట్ యార్డ్ వారు వారపు సంతలో అమ్ముకొమని చెప్పడంతో వ్యాపారస్తులు వారపు సంతలో వ్యాపారాన్ని సాగిస్తున్నారు. సుమారు 2000 కోళ్ల వరకు అమ్ముతున్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ ఉండడంతో పెట్ట కోళ్ల కంటే పందెం కోళ్ళు ఎక్కువగా వస్తున్నాయి. పుంజు రంగు మెడ పై ఈకలు తలపై జుట్టును బట్టి 3000 నుండి పదివేల వేల రూపాయల వరకు అమ్ముతుంటారు. ప్రతి సంవత్సరం అన్నమయ్య జిల్లాలో సంక్రాంతి పండుగ సమయంలో మారుమూల గ్రామాలలో కోళ్ల పందాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసింది.

# మొక్కల పెంపకంతో ఆరోగ్య రక్షణ

## మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి దాత బాడీ ఫ్రీజర్ వితరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యానికి రక్షణ పొందవచ్చని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మానవత మాసాంతర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన హజరై మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, మానవత విలువలతో నిస్సహాయత, నిరాశ్రయుల పట్ల బాధ్యత కలిగి ఉండాలని కోరారు. అలాగే ప్రతి మానవత కుటుంబ సభ్యుడు దీనికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. మానవత ద్వారా చేసే ప్రతి కార్యక్రమాన్ని మరింత వృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని, ప్రజల ఆరోగ్య రక్షణకు దోహద పడలన్నారు. అలాగే చక్రాయపేట మండలం, గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన సిపి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారుడు సిపి హేమసుందర్ రెడ్డి, కుమార్తె రాధిక, అల్లుడు వసంత రామకృష్ణారెడ్డి ల సహకారంతో బాడీ ఫ్రీజర్‌ని వితరణ చేశారు. వీటిని రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి సుబ్బయ్య, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, వేంపల్లె శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇతరత్రా సభ్యులు జయచంద్రారెడ్డి, శివారెడ్డి, దిలిప్, గంగయ్య, సుభాష్, బాలాజీ, చలపతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఫోర్ విధానంతో ప్రజల ఆరోగ్యానికి భరోసా

## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కడప ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: పిఫోర్ విధానంతో ప్రజల ఆరోగ్యానికి భరోసా అని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. 48వ డివిజన్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం (పి ఫోర్) తో ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రి వారి సహకారంతో పి ఫోర్ డెలికేట్ ఎన్‌ఆర్‌ఐ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు ఎన్.ఎస్.ఎస్. ముందడుగు

## యోగి వేమన యూనివర్శిటీలో మొక్కల నాటే కార్యక్రమం




**వై.వి.యు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన యూనివర్శిటీ జాతీయ సేవ పథకం యూనిట్ -9 ప్రోగ్రాంఆఫీసర్ డా. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. (చీూ) అధికారి డాక్టర్ మద్దినేని సుధాకర్, యూనివర్సిటీ ప్రధాన ఆచార్యులు ప్రొ.టి. శ్రీనివాసులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.న్.వెంకటరామి రెడ్డిలు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ లతో కలిసి యూనివర్సిటీ హాస్టల్స్ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటారు. ఇంతకముందు నాటిన మొక్కలకు పాదులు తీసి నీరు పోశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయటము వాలంటీర్స్‌కి సమాజము పట్ల సేవ భావం ఏర్పడుతుందని, మొక్కలు నాటడశీ ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించ వచ్చునని సుధాకర్ గారు తెలిపేరు. ఈ కార్యక్రమంలో డా.పి. క్రిష్నయ్య, నారాయణరెడ్డి, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ఉల్లి రైతుకు నష్టపరిహారం అందించాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఉల్లి పంట సాగు చేసిన రైతుకు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం మండల సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగుచేసిన ఉల్లి రైతుల తోపాటు, కవులు రైతులు ఎక్కువమంది ఉల్లి పంట సాగు చేశారని గుర్తు చేశారు. కౌలుదారులకు నష్టపరిహారం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనవేషాలు లెక్కించడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రాఫ్ట్ చేసిన కవులు రైతులకు ప్రభుత్వం సాయాన్ని అందించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని అన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రైతు విభాగం నాయకులు దాసరి రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు చిన్నప్ప రెడ్డి ,శివ శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,ఎం నారాయణ, గంగాధర్ రెడ్డి లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో గంజాయి విక్రయిస్తున్న సాతుపాటి రాముడు అలియాస్ శివాజీ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరిగుట్ట ప్రాంతంలో గంజాయి వికరిస్తున్న సమాచారం రావడంతో దాడులు చేయగా సాత్పాటి రాముడును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరపరచడం జరిగిందన్నారు.. కోర్టు అతనికి 6000 జరిమానా విధించిందన్నారు. మాదక ద్రవ్యాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రస్తుత కాలంలో చాలామంది యువత ఇలాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే సారా గంజాయి లాంటి అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడిన విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు

# గ్రామ రెవిన్యూ సదస్సులో - రైతుల సమస్యలకు పరిష్కారం

## జంగంపల్లిలో రైతులకు రాజముద్రతో పట్టా పాసుపుస్తకం తహసీల్దార్ శ్రీవాణి



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జంగంపల్లి గ్రామంలో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సును తహసీల్దార్ శ్రీవాణి నిర్వహించారు, ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి అర్జీలకు తక్షణమే సమాధానాలు ఇస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు, రీ-సర్వే మొదటి దశ పూర్తయిన రైతుల నుంచి పాత పట్టాదారు పాస్‌బుక్‌లను సేకరించి, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను రైతులకు అందజేశారు, ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ రీ సర్వే మొదటి దశ పూర్తయిన రైతులకు రాజముద్రతో పట్టా పాస్ బుక్ అందజేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు, గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల శ్రీనివాసులు, మండల సర్వేర్ సుబ్బన్న, వీఆర్వో సుబ్బరాయుడు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లడమే నా లక్ష్యం : బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను ప్రజల వద్దకే తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం అని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. బుధవారం పులివెందులలోని టిడిపి కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన స్వయంగా ప్రజల వినతులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఎవరు కూడా అధైర్య పడవద్దని, మీ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజ లకు పిలుపునిచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ పథకాలను రాజకీయ పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆయా శాఖల సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని కాపాడుకుందాం

## వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం విభాగం - 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో యన్ యస్ యస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజుప్లాస్టిక్ రహిత కళాశాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కలిగే ముప్పును, భవిష్యత్ తరాలకు కలిగే దీర్ఘకాలిక నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విమెన్ ఎంపర్మెంట్ సెల్ వారు బాల్య వివాహాల వలన వాటిల్లే నష్టాలు, మహిళా విద్య ఆవశ్యకతను తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సులోచన, పర్వీన్, గురమ్మ, యంబడి ఈశ్వరయ్య, డాక్టర్ నరసింహ రెడ్డి, శ్రీనివాసులు, రవిచంద్ర మరియు యన్ యస్ యస్ వాలంటీర్లు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 50 ఏళ్లకు పెన్షన్ అమలు ఎప్పుడో?

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో టిడిపి కూటమి నేతలు మేము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి అమలుకు నోచుకోలేదని, వీటి అమలు ఎప్పుడో? అని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సొంత డప్పు వాయించుకోవడం తప్ప పేదలకు చేసిందేమి లేదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లోని ప్రధానమైన ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకీ నెలకు రూ.1500 అన్నారు.. నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేలు ఇస్తామన్నారు. పండుగ కానుక ఇస్తామన్నారు. వీటి అమలును పక్కనపెట్టి సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. అలాగే గత వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తాము చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని మిగిలిన హామీల అమలు కోసం అర్హులైన వారు ఎదురు చూస్తున్నారని, వచ్చే సంక్రాంతి కైనా వీటిని అమలు చేస్తారా! అని అన్నారు.

## ఆటో యూనియన్ తరపున ఆర్థిక సహాయం




రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూర్ లో పాలేరు సుబ్రహ్మణ్యం ఆటో డ్రైవర్ 2025 డిసెంబర్ 24వ తేదీన అతనికి యాక్సిడెంట్ జరిగి చెయ్యి రెండు చోట్ల విరిగింది చిన్న చిన్న గాయాలు అయ్యాయి అతనికి ఆర్థికంగా పరిస్థితి బాగాలేక చూడడానికి ఎవరు లేకపోవడంతో అది గమనించిన రైల్వే కోడూర్ ఆటో యూనియన్ కొత్త సిద్దేశ్వర, లీడర్ సలహాదారుడు ఉదయ్ కుమార్ ,చీమకుర్తి వెంకటేష్ ట్రెజరీ, సైట్రరీ నాయుడు, సెకండ్ లీడర్ పసుపులేటి ,బాలాజీ తదితర ఆటో డ్రైవర్స్ సహాయం చేయడం జరిగింది. దయతో ఎవరైనా ముందుకు వచ్చి వాళ్లకి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాము.

## పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం**

**- సైదాపేటలో తాగునీటి బోరుకు భూమిపూజ**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యనిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని సైదాపేటలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతుండడంతో నియోజకవర్గం పరిశీలకులు గురుమూర్తి గౌడతో కలిసి తాగునీటి బోరు వేయడానికి పూజకార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు ఎమ్మెల్యే,అబ్జర్వర్లకు సైదాపేట ప్రజలు గజమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణ సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపేట వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గం అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం పరిశీలకులు గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షమ పథకాలను అమలు కూటమి ప్రభుత్వం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదినకర్మకి హాజరైన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి



సుండుపల్లె మేజర్న్యూస్ : సుండుపల్లె మండలం నందు పర్యటిస్తూ ఇటీవల మరణించిన అశ్వత్ నాయుడు దశ దినకర్మకి ఎన్నారై కువైట్ టిడిపి మాలేపాటి సురేష్ నాయుడు ఆహ్వానం మేరకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి చమర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు చంద్రమౌళి, క్లస్టర్ ఇంచార్జ్ లు మోహన్ బాబు నాయుడు ఎల్వి రమణ, బీసీ సెల్ నాయకులు సురేష్, ప్రసాద్ రాజు, యూసుఫ్, హరికృష్ణ చౌదరి పలువురు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరుకున్న సహకార సంఘ ఉద్యగస్తులు దీక్షలు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని సహకార ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు బుధవారం రాయచోటి పట్టణంలోని డిసిసి బ్యాంక్ ఎదుట మూడవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు సాబ్ జాన్ మాట్లాడుతూ ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలను కమిషనర్ పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసు తో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీస్కుళ్లకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.2019 వ సంవత్సరం వచ్చిన జీవో 36 ను వెంటనే అములు పరచాలి 2019 తరవాత జాయిన్ అయిన సహకార సంఘాల పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని,రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల పెంచాలని,సహకార సంఘాల ఉద్యోగస్తులకు డిఎల్ఎస్ఎఫ్ ఫండ్ ఏర్పాటుచేసి దాని ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగాఎలక్ట్రికల్ వర్కర్స్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం సిఐటియు జిల్లా కార్య దర్శి రామాంజనేయులు అంగన్వాడీ జిల్లా అధ్యక్షరాలు భాగ్యలక్ష్మి రాయచోటి ప్రాజెక్ట్ అధ్యక్షరాలు సిద్దమ్మ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు అన్నమయ్య జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు సుబ్బా రెడ్డి,రాష్ట్ర నాయకులు ఆంజనేయులు,ఆంజనేయరెడ్డి,రెడ్డెప్పరెడ్డి,సహకార సంఘాల సీఈఓ లు,రామకృష్ణ,ఖాదర్ వల్లి, వీరభద్ర,భూపాల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,వీర శేఖర్ రాజు,ప్రతాఫ్ రెడ్డి, శ్రీను, రామాంజనేయులు,హరి నాథ్, షాకీర్,చంద్ర శేఖర్, మురగన్ రాజు,లక్షమయ్య, శివకుమార్, శివ, రాఘవేంద్ర రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.


## మిట్స్ ఐ.ఎస్.టి.ఈచే ఒక్కరోజు జాతీయస్థాయి వర్కుషాప్

**హాజరైన శాస్త్రీయ పరిశోధకులు తోటి డాక్టర్ నరసింహులు**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో అధునాతన సర్క్యూట్ రూపకల్పనలో క్యాడెన్స్ యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం ఒక్కరోజు జాతీయస్థాయి వర్కుషాపును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిన్లాండ్ దేశంలోని యూనివర్శిటీ ఆఫ్ ఊలుకు చెందిన ప్రముఖ శాస్త్రీయ పరిశోధకులు డాక్టర్ నరసింహులు తోటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాడెన్స్ టూల్ అనేది ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ రంగాల్లో విస్తృతంగా ఉపయోగించే ప్రముఖ ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ సాఫ్ట్వేర్ టూల్,క్యాడెన్స్ టూల్ ను ఉపయోగించి లుక్-అప్ టేబుల్ ఆధారిత డివైస్ మోడలింగ్ ద్వారా ఎలక్ట్రానిక్ సర్క్యూట్ డిజైన్లో ఉపయోగించే డివైస్ల ప్రవర్తనను అత్యంత ఖచ్చితంగా అంచనా వేయవచ్చునన్నారు.క్యాడెన్స్ వంటి ఆధునిక హార్డ్వేర్ డిజైన్లు,చిప్లు మరియు ఎలక్ట్రానిక్ సిస్టమ్లను రూపకల్పన చేయడానికి,విశ్లేషించడానికి,అనుకరణ (సిమ్యులేట్) చేయడానికి మరియు పరీక్షంచడానికి ఉపయోగించే సాఫ్ట్వేర్ టూల్స్లో లుక్-అప్ టేబుల్ మోడలింగ్ను వినియోగించడం వల్ల విద్యుత్ శక్తి వినియోగం,వేగం,శబ్దం,ఉష్ణోగ్రత ప్రభావాలు వంటి కీలక పరిమితులను సమర్థవంతంగా విశ్లేషించవచ్చునన్నారు.దీని ద్వారా ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పన సమస్యలను తగ్గించి మొదటిసారే తయారైన సిలికాన్ చిప్ ఎలాంటి డిజైన్ లోపాలు లేకుండా ఆశించిన పనితీరుతో సరిగ్గా పనిచేయడం వంటి అవకాశాలు పెరుగుతాయన్నారు.ముఖ్యంగా నానోమీటర్ టెక్నాలజీలలో మరియు ఎక్కువ సామర్థ్యం గల సర్క్యూట్ల రూపకల్పనలో అధునాతన మోడల్స్ డిజైనర్లకు విశ్వసనీయతను,సమయ ఆదాను మరియు అధిక నాణ్యత గల సర్క్యూట్ డిజైన్ను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.క్యాడెన్స్ వంటి అధునాతన టూల్స్ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా,మల్టీనేషనల్ కంపెనీలు,సెమీకండక్టర్ సంస్థలు,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాలలో ఉద్యోగాలు పొందేందుకు సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.నాగజ్యోతి,అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.చరణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయచోటి ప్రత్యేక జిల్లా సాధన - సామూహిక నిరాహార దీక్ష




**రామాపురం మేజర్న్యూస్ :** "సభా వేదికపై ఆసీనులైన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, సీనియర్ నాయకులకు, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ మరియు ఈ మండుటెండను సైతం లెక్కచేయకుండా, మన ప్రాంతం కోసం, మన భవిష్యత్తు కోసం ఈ సామూహిక నిరాహార దీక్షలో కూర్చున్న నా తోటి సోదరులకు, మీడియా మిత్రులకు... అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలుఅని పఠాన్ మన్సూర్ అలీఖాన్..డిసిసి అధికార ప్రతినిధిఅన్నారు

ఈరోజు మనం ఇక్కడ ఎందుకు కూర్చున్నాం? అధికారం కోసమా? పదవుల కోసమా? కాదు! మన అస్తిత్వం కోసం.. మన రాయచోటి ఆత్మగౌరవం కోసం!

ఒక్కసారి ఈ మ్యాప్ను చూడండి. ఇది కేవలం గీతలు గీసిన కాగితం కాదు. ఇది మన ప్రజల బంధం. భౌగోళికంగా, సాంస్కృతికంగా విడదీయలేని అనుబంధం ఉన్న ప్రాంతాలివి. చక్రాయపేట, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లి మొదలుకొని... నెంబర్ పూలకుంట, గాలివీడు, మన రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లి, టి. సుండుపల్లి వరకు.. అలాగే కింద ఉన్న పెద్దమండెం, గుర్రంకొండ, కలకడ,_.వి. పల్లె వరకు.. ఈ మండలాలన్నీ ఒకే తల్లి బిడ్డల్లాంటివి. పరిపాలన సౌలభ్యం పేరుతోనో, రాజకీయ స్వార్థం తోనో మన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిని తీసేసి మన రాయచోటి ప్రజల ఆత్మాభిమానం మీద దెబ్బ కొట్టారు.ఈ ప్రాంతాలను వేరు చేస్తే సహించేది లేదు. ఈ 14 మండలాలను కలిపి, రాయచోటి కేంద్రంగా ఒక సమగ్రమైన, ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఏకైక డిమాండ్! అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాళ్లను నేను ఒక్కటే ప్రశ్నిస్తున్నా... గుర్రంకొండ, కలకడ ప్రజలు రాయచోటికి దగ్గరా? లేక ఎక్కడో ఉన్న ప్రాంతాలకు దగ్గరా? ప్రజల సౌకర్యం ముఖ్యం కాదా?ఈరోజు కాంగ్రెస్ పార్టీ రోడ్డెక్కింది. మేము డిమాండ్ చేస్తున్నాం... తక్షణమే ప్రభుత్వం స్పందించాలి. మన రాయచోటితో నిత్యం ఏదో రకంగా ముడిపడి ఉన్న ఈ మండలాలన్నింటినీ కలుపుతూ రాయచోటిని జిల్లాగా స్థిరీకరించాలి. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా మీరు గీతలు గీస్తే, ఆ గీతలను చెరిపేసి చరిత్రను తిరగరాసే సత్తా రాయచోటి ప్రజలకు ఉంది.ఇది ఆరంభం మాత్రమే. మా డిమాండ్ నెరవేరే వరకు ఈ నిరాహార దీక్ష ఆగదు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధం. రాయచోటి అభివృద్ధి, ఈ ప్రాంత ప్రజల సంక్షమం కాంగ్రెస్ పార్టీ బాధ్యతని వారు తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి - డీఎస్పీ, ఆర్టీఓ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని డిఎస్పీ భావన, ఆర్టీఓ మనీషా తెలిపారు. బుధవారం 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద నుంచి శివాలయం సర్కిల్, రాజీవ్ సర్కిల్ వరకు ఆర్టీవో మనిషా, డీఎస్పీ భావన, పోలీసులు వారి సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం రాజీవ్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి భావన, ఆర్టీవో మనిషా మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరి హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడకపోవడంతో తలకు బలమైన గాయం తగిలి మృతి చెందుతున్నారని ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించాలని వివరించారు. అదే విధంగా కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు.

## ఆక్రమణల తొలగింపు పై స్పందన ఏది?

### -వైఎస్ఆర్సిపి ఎస్ఎస్ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ర డేవిడ్



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని వినాయక నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపాన హైవే రోడ్డు ఆక్రమించారని ఆక్రమణ తొలగింపు పై స్పందన కరువైందని వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ర డేవిడ్ అన్నారు. బుధవారం ఆక్రమణలకు గురైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ కాల్వపై కొంతమంది ఆక్రమించుకొని స్థిర నివాసాలు ఏర్పరచుకున్నారని అన్నారు. రోడ్డు ఇరుకవడంతో నిత్యం రద్దీగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎర్రగుంట్ల-ప్రొద్దుటూరుకు నిత్యం వాహనాల రాకపోకలు ఉండటం వలన స్థానికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నిత్యం ఈ రహదారి గుండా వెళుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువను పుడ్చేశారని దీనివలన వర్షం వస్తే రోడ్డుపై నుంచి నీరంతా వీధుల్లోకి ప్రవహిస్తుందని కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ఇరువైపులా ఆక్రమణలను తొలగించాలని ఆయన కోరారు.

## నేటి నుండి భాకరాపేటలో క్రికెట్ పోటీలు ప్రారంభం



సిద్ధవటం మేజర్‌న్యూస్ : గురువారం మధ్యాహ్నం నుండి భాకరాపేట ఎన్టీఆర్ గ్రౌండ్ నందు క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయని టోర్నమెంట్ కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి ఒక్కరు పాల్గొని సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ పోటీలు తిలకించవలసిందిగా కోరడమైనదని కమిటీ సభ్యులు తెలిపారు

## ఎన్.ఎస్.ఎస్. సేవలు ఆదర్శం కావాలి - వై.వి.యు. వీ. సీ. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

వై. వి. యు. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల ఎన్ఎస్ఎస్ సేవలు ఆదర్శం కావాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షంచారు. యోగివేమన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం గత 3 ఏళ్ల ప్రగతిపై బుధవారం సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రభావ వంతంగా అమలు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సేవా భావాన్ని అలవాటుగా మార్చాలి అన్నారు. ఈ సమావేశంలో 2022-23, 23-24, 24-25 సంవత్సరాల కాలంలో విశ్వవిద్యాలయంలో జరిగిన సాధారణ, ప్రత్యేక శిబిరాలు, వివిధ కార్యక్రమాలను గురించి సమీక్షంచారు. వై వి యు ఎన్ఎస్-ఎస్ సమన్వయకర్త ఎన్ వెంకట్రామిరెడ్డి మూడేళ్ల పాటు ఎన్ఎస్ఎస్ అందించిన సేవా కార్యక్రమాలను, లభించిన అవార్డులను వివరించారు. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి మద్దినేని సుధాకర్ హాజరై పలు విలువైన సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని కళాశాలల వాలెంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాధించిన ప్రగతి, హాజరైన ప్రత్యేక



శిబిరాలు, గెలిచిన అవార్డు లు, పతకాల గురించి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన నిధులు , ఖర్చుల వివరాలు గురించి చర్చించారు. ఎన్.ఎస్.ఎస్ అధికారులు ప్రతిపాదించిన ప్రతిపాదనలను సలహా మండలి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొ. పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య టి. శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పాల్గొన్నారు.

## భారతదేశ తొలి మహిళా వైద్యురాలు ఆనందీ బాయి జోషి

### అంతర్జాతీయ సదస్సులో వై.వి.యు. ఆ చార్యులు డాక్టర్ ఎన్ ఈశ్వర రెడ్డి

వై. వి. యు... పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : భారతదేశ తొలి మహిళా వైద్యురాలు ఆనందీ బాయి జోషి అని, అప్పటి దయనీయ వైద్య పరిస్థితులే ఆమెను వైద్యురాలిగా మార్చాయని యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు ఎన్.ఈశ్వరరెడ్డి వివరించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో మహిళల ఆత్మ కథలు జీవిత కథలు అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులు ఆయన పాల్గొని మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని ఫెలోడిల్ఫియా వైద్య కళాశాలలో పట్టాపుచ్చుకున్న ఆనందీ బాయి తొలి మహిళ వైద్యురాలిగా విక్టోరియా మహారాణి చేత అభినందనలు పొందిందన్నారు. మహారాష్ట్రలోని పూణే లో జన్మించిన ఈమెకు 9 ఏళ్లకే పెళ్లి చేశారని, 14 సంవత్సరాలకే శిశువుకు జన్మనిచ్చిందని, సరైన వైద్య సౌకర్యాలు లేక ఆ శిశువు మరణిస్తే అందుకు సరైన కారణం మన దేశంలో సరైన వైద్యులు, వైద్య సదుపాయాలు లేకపోవడమేనని గుర్తించిన కారణంగా ఆమె వైద్య విద్య వైపు అడుగు లేసిందని వివరించారు. అమెరికాకు వెళ్లడానికి సిద్ధమైనప్పుడు ఆమె బ్రాహ్మణ ఆచారాలను అతిక్రమిస్తోందని ఆమెపై రాళ్లతో కోడిగుడ్లతో దాడి చేశారన్నారు. ఇదే కారణంతో డాక్టర్ గా అమెరికా నుండి వచ్చిన తర్వాత కూడా ఆమెకు అవమానాలు తప్పలేదని వివరించారు. అమెరికాలోని అతి చల్లని వాతావరణం కారణంగా ఆమెకు సోకిన క్షయ రోగంతో వ్యవస్థలు పడుతుంటే, తిరుగు ప్రయాణంలో తెల్ల నావికులు ఆమె బ్రౌన్ ఉమెన్ అని వైద్యం చేయలేదు. భారతదేశానికి వచ్చిన తర్వాత ఆమె మత నియమాలు పాటించలేదని ఆయుర్వేద వైద్యులు వైద్యం చేయడానికి నిరాకరించారు. ఇలాంటి నిరాకరణల మధ్య కేవలం 24 సంవత్సరాలకే అసువులు బాసిన ఆనందీ బాయి భారతదేశానికి మహిళా వైద్యుల అవసరాన్ని చెప్పి పోయిందని తెలియజేశారు. మహిళల ఆత్మకథల నేపథ్యంలో చరిత్రను మరో కోణం నుంచి చూడాల్సిన అవసరాన్ని ఈ సదస్సు గుర్తించిందని పేర్కొన్నారు. జ్యోతిబాపూలే, పూలన్ దేవి, సావిత్రి, ఊటుకూరు



లక్ష్మమ్మ, మలాలా, ఇంద్రానూయి, చిందు ఎల్లమ్మ, జల్కారీ బాయి, లతా మంగేష్కర్, మదర్ థెరిస్సా మొదలైన అనేకమంది మహిళా మణుల జీవిత చరిత్రలు, ఆత్మకథలు ప్రసంగాల్లోకి వచ్చాయి. ప్రఖ్యాత రచయిత్రులు, విమర్శకులు హాజరయ్యారు. కాత్యాయనీ విద్మహే, విమల, అరుణ, గోగు శ్యామల, కొండపల్లి నిహారిణి, జూపాక సుభద్ర, అపర్ణ తోట, సి.వనజ గార్లపాటి పల్లవి, మానస ఎండ్లూరి తదితరులు ఈ సదస్సును ఆకర్షణీయంగా మార్చారు. ఈ సమావేశంలో తన జీవితమే ఒక పుస్తక మై, లక్షల పుస్తకాలు అమ్ముడైన ఆత్మకథ"ఐనా నేను ఓడి పోలేదు" రాసిన జ్యోతి రెడ్డి స్వయంగా పాల్గొనడం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. అనాథ బాలల శరణాలయం లో ఉండి చదువుకొని, అంగన్వాడీ టీచర్ గా మారి, తర్వాత అమెరికా దాకా ప్రయాణం సాగించి, అక్కడ ఒక పారిశ్రామిక వేత్తగా స్థిరపడిన ఆమె జీవిత ప్రయాణం అనన్య సామాన్యం. అలాంటి వ్యక్తి సదస్సులో తన ప్రతిస్పందన తెలియజేయడం అందరికీ స్ఫూర్తి నిచ్చింది . ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆచార్యులు గంపా వెంకట్రామయ్య, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆచార్యులు రాజేశ్వరమ్మ తదితరులు నేను పాల్గొన్న సమావేశంలో పత్ర సమర్పణలు చేశారు

## కాకిమారుపల్లిలో తాగునీటి సమస్య పరిష్కరించండి




పెద్ద తిప్ప సముద్రం. మేజర్ న్యూస్ : పెద్ద తిప్ప సముద్రం మండలం కాట్నగల్లు గ్రామపంచాయతీలోని కాకి మారుపల్లిలో గత ఎనిమిది రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామస్తులు బుధవారం పిటీఎం ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రతాప్ రెడ్డికు వినతి పత్రాన్ని అందజేశారు. వారం రోజులుగా తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని సంబంధిత అధికారులకు తెలియజేసిన మోటర్ కాలిపోయిందని మరమ్మత్తుల పేరతో నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ విషయమై టిడిపి నాయకులు పట్టా చంద్రమోహన్ రెడ్డి మోటర్ రిపేరు చేయించడానికి ముందుకొచ్చి ఓ మెకానిక్ ని మరమ్మత్తులు చేయడానికి వచ్చిన ఆ మెకానిక్ వ్యక్తిని నువ్వు ప్రవేట్ వ్యక్తివి మోటర్ రిపేరింగ్ చేయడానికి నువ్వు ఎవరు నీపై కేసు పెడతామని సర్పంచ్ చెప్పినట్లు ఆ వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరుతూ టిడిపి నాయకులు పట్టా చంద్రమోహన్ రెడ్డి ఎస్ వెంకటేశులు. డి శేఖర్ రెడ్డి. కే రమణ. ఎన్ భాస్కర్ రెడ్డి. జి కేశవ పి వెంకటరమణ. సి రమణ లు వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రసాద్ బాబును సన్మానించిన శ్రీకాళహస్తి టిడిపి నాయకులు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: దశాబ్దాల కాలం నుండి తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించినటువంటి రాయచోటి మాజీ శాసనసభ్యులు రాజంపేట మాజీ ఎంపీ స్వర్గీయ పాలకొండరాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు కి ఇటీవల రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా ప్రసాద్ బాబు వ్యవహరించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం నాడు శ్రీకాళహస్తి టిడిపి నాయకులు ప్రసాద్ బాబుని రాయచోటిలోని ఆయన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేసి మరియు కలంకారి కండువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంత మునీంద్ర, కంత సుబ్బు, తుమ్మ బాల, బాబు నాయుడు, జాజాల మురళి,బద్రి,అజయ్, బలరాం తదితరులు ఉన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ దాతృత్వం

## - వెలుగు సంస్థకు వంట సామాగ్రి,రెడ్ కార్పెట్ వితరణ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థను బుధవారం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ రసాల సందర్శించి సంస్థకు కావాల్సిన వంట సామాగ్రి,రెడ్ కార్పెట్ వితరణ చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెలుగు చిన్నారులు,వృద్ధులకు తనవంతు సహాయం చేస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందని,ఇవాళ ఇలా వంట సామాగ్రి అందిచడానికి వచ్చినందుకు చాల ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెలుగు సంస్థకు విచ్చేసినటువంటి రిషీవ్యాలీలో నివాసముంటున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ రసాలను కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ వెలుగు సేవలో తమవంతు పాత్రను చేస్తున్నటువంటి రాజేష్ సేవలను కొనియాడారు.తమ అమూల్యమైన సమయాన్ని ఇలా వెలుగు సంస్థతో గడపడం చాలా బాగుందని తెలిపారు.వెలుగు సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా మారిన రాజేష్ రసాలను శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐగా సుధాకర్ రెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతున్న కారణంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహన రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు.వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# రబిలో పంటలువేసిన రైతులు పంట నమోదు చేసుకోండి

## వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి




– దువ్వూరు, మేజర్ న్యూస్ : రబీ సీజన్లో పంటలు వేసిన రైతులు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మాచనపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు రబీ పంట కాలంలో సాగుచేసిన మినుము జొన్న మొక్కజొన్న సెనగ నువ్వు వేరుశనగ మరియు ఇతర పంటలు మీ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్ర పరిధిలోని వ్యవసాయ సహాయకులకు పొలం సంబంధించిన వన్ బి,ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు ఇచ్చి ఏ పంటలు సాగు చేసారో తెలియజేసి పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే శనగ పంటను పరిశీలించి పూత దశలో ఉన్న శనగ పంటకు 13: 0:45 పోషకాన్ని ఎకరాకు కేజీ మోతాదు, పిచికారి చేయాలని తెలియజేశారు. ఖరీఫ్ లో సాగు చేసిన వరి పంటను ప్రభుత్వ మద్దతుతో కొనుగోలు చేస్తుందని క్వింటా 2,389 రూపాయలతో సేకరిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రబి లో సాగుచేసిన వేరుశనగ పంటకు సబ్సిడీ పైన జిప్సం అందజేస్తున్నామని 50 కేజీల బస్తా 180 రూపాయలని 35 నుంచి 50 రోజుల పంటకు ఎకరాకు 200 కేజీలు వెయ్యాలని తద్వారా వేరుశనగ కాయలో నూనె శాతం మరియు నాణ్యత పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఫరీదా మరియు రైతులు పాల్గొన్నారు.

# వారపు సంతలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి : మాజీ సర్పంచ్ రెడ్డి భాష డిమాండ్

పీలేరు మేజర్న్యూస్ : పీలేరు లోని వారపు సంతలో ఉన్న జాగాలలో అబశ్రీశ్రీ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని అబశ్రీశ్రీ వీటివల్ల క్రయవిక్రయదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ మల్లెల రెడ్డి భాష డిమాండ్ చేశారు. ఆయన బుధవారం మాట్లాడుతూ అబశ్రీశ్రీ వారపు సంతకు పోవు ప్రధాన రహదారిలో ఇరువైపుల అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఈ వారపు సంతకు 100 సంవత్సరాల చరిత్ర ఉందని గత పది సంవత్సరాలలో అబశ్రీశ్రీ అక్రమ నిర్మాణాలు పెరిగాయని సంత లోపల ఆర్టీసీ ప్రహరీ గోడకు అనుకొని అబశ్రీశ్రీ 20 అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వ్యాపారస్తులు కొనుగోలుదారులు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పద్మావతి నగర్ టెలిఫోన్ కార్యాలయం వీధులలో రైతులు వ్యాపారాలు సాగిస్తున్నారని అక్రమ నిర్మాణాలను తొలగిస్తే వ్యాపారాలు సజావుగా జరుగుతాయని ఆయన తెలిపారు. చేపల అమ్మకాలకు ఐదు సంవత్సరాలకు మునుపు వారపు సంతలో భవనాలు నిర్మించారు ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నాయి వీరి ప్రక్కనే చేపల వ్యాపారస్తులు షెడ్లు వేసుకొని విక్రయాలు చేస్తున్నారని చేపల అమ్మకాలు అబశ్రీశ్రీ ఎక్కడపడితే అక్కడ అమ్ముచున్నారని కడప రోడ్డులోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం వద్ద తగినంత జాగా ఉందని పంచాయతీ వారు చొరవ తీసుకొని అబశ్రీశ్రీ ఈ వ్యాపారస్తులకు అక్కడికి పంపడం మంచిదని, పట్టణంలోని కోళ్ల మాంసం వ్యాపారస్తులు అబశ్రీశ్రీ కోళ్ల వ్యర్థాలను అబశ్రీశ్రీ తిరుపతి రోడ్డులోని ప్రభుత్వ భూములలో పారేస్తున్నారని దీని కారణంగా అబశ్రీశ్రీ అంటు రోగాలు పెరిగే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి తో పాటు అబశ్రీశ్రీ పాలకవర్గం కూడా అక్రమ నిర్మాణాలను తొలగించి చేపల కోళ్ళ వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకోవాలని రెడ్డి భాషా తెలిపారు.

# మెగా క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బుధవారం నాడు రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షులు చిన్నారి జయరాం ఆధ్వర్యంలో జనసేన నాయకులు విచ్చేసి రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు చేతులమీదుగా మెగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు చిన్నారి జయరాం, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన సీనియర్ నేత రామా శ్రీనివాస్, రాయచోటి జనసేన నాయకులు ప్రదీప్ బుల్లెట్ విజయ్, జెట్టి వెంకటేష్, పగడాల రాజేష్, వాకా చరణ్, పోతల పద్మావతి, కోమర్ రూప, ఆకుల రామకృష్ణ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

## కమిషనర్ జి.వి.పల్లవి సూచనలు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పన్నులు సకాలంలో చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జీవి పల్లవి పన్ను బకాయిదారులకు సూచించారు.బుధవారం నగర పంచాయతీ అధికారులు పట్టణంలో మొండిబకాయిల వసూలు,ఇంటి పన్ను మరియు నగర పంచాయతీ సంబంధించిన షాపులు బడుగు వసూళ్లకు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా పట్టణంలోని మదనపల్లి రోడ్డు నందు కమిషనర్ పల్లవి,మేనేజర్ రాము,ఆర్.ఐ రెడ్డి మస్తాన్ మరియు నగర పంచాయతీ సిబ్బంది పన్నులు బకాయిలు,అప్పు ఉన్నచోటకి వెళ్లి బకాయిలు చెల్లించాలని సూచించారు.పన్నులు సకాలంలో చెల్లించనచో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని,నగర పంచాయతీ ఖరారు చేసిన మేరకు పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.అందరి సహకారంతో నగర పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# దూలంవారిపల్లె దళితవాడలో ట్రాన్స్ఫార్మర్ను మార్చండి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తిమోతి



**కలసపాడుమేజర్న్యూస్:** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనికి సంబంధించి ప్రతి ఆదివారం చర్చి జరుగుతుంది. ప్రతిరోజు ఇంటి ముందర శుభ్రం చేసుకుంటుంటారు. కసువు ఇంటికి ఊడ్చుకుంటున్నారు. 2 నెల కిందట ట్రాన్సారం కరెంట్ షాక్ తగిలి మహిళ కరెంట్ షాక్ తో ప్రమాదం అయినది. గిద్దలూరు జివిఆర్ హాస్పిటల్ కు చేర్పించడం జరిగింది అలాగే నెలరోజులు కూడా ట్రీట్మెంట్ చేయించుకోవడం కూడా జరిగింది. దీనిని సంబంధిత అధికారులకు తెలుపడం జరిగింది.సంబంధిత అధికారులకు కూడా తెలపడం కూడా జరిగింది. కానీ ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ట్రాన్సారమును మారుస్తే పిల్లలు గ్రామంలో వచ్చే పెద్దలు చర్చికి వచ్చే పిల్లలు అందరూ బాగుండాలని ఉద్దేశంతో పై అధికారులకు తెలుపుతున్నాము. లేదా గతంలో పోరుమామిళ్ల మండలంలో సిద్ధవరం గ్రామంలో జరిగిన సంఘటన అలాగే ఈ తెల్లపాడు పంచాయతీలో సంఘటనలు జరుగుతే బాగుంది అనుకున్నారా విద్యుత్ అధికారులు. పట్టించు కుందామని విద్యుత్ అధికారులు అనుకుంటున్నారా. ప్రాణాలు పోయినప్పుడు పట్టించుకోవడం కంటే ప్రాణాలు పోకుండా కాపాడమే మన లక్ష్యమని పై అధికారులు తెలుసుకొని ఈ సంఘటన గురించి కొంతవరకైనా దీని సాల్వ్ చేస్తారని మేము అనుకుంటున్నాము. ఈ విషయంపై పోరుమాళ్ళ ఏఈ కి కూడా తెలపడం జరిగింది. ఏఈ మీ దగ్గరలో ఉన్న లైన్మెన్ కూడా తెలపాలి అని అన్నారు. కానీ లైన్ మెన్ కు గతంలో జరిగిన సంఘటన గురించి తెలిపాము ఒక వ్యక్తి కసువుడ్చుకున్న కరెంటులో జరిగిన హాస్పిటల్ పోయిన కరెంటు తగిలి కరెంటు వాపులు అన్ని జరిగినప్పటి నుంచి కూడా తెలియపరుస్తూనే ఉన్నాను ఇప్పుడు కూడా పట్టించుకోలేదు కానీ పై అధికారులు దీన్ని మాకు న్యాయం చేయకూడదు అని గ్రామ ప్రజలు తరపున ఎంఆర్పి అధ్యక్షులు కోరుతున్నారు గ్రామ ప్రజలు కూడా కోరుతున్నారు

# నేడు ప్రజల నుండి వినతులు స్వీకరించనున్న ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని టిడిపి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారని, కావున ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలపడానికి ఇది ఒక మంచి అవకాశం అని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గారిని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు ఆధార్ కార్డును రేషన్ కార్డును తీసుకొని రావాలని సూచించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న స్కార్పియో కారు

## ప్రమాదంలో వ్యక్తి మృతి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న స్కార్పియో కారు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.బి.కొత్తకోట మండలం,టేకులపెంటకు చెందిన రామకృష్ణ (55) తన ద్విచక్రవాహనంలో వెళ్తుండగా దిన్నెమీదపల్లె స్కార్పియో ఢీకొంది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామకృష్ణను 108 ఈఎంటి మంజునాథ్,పైలట్ రాజులు హుటాహుటిన మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ రామకృష్ణ మృతి చెందాడు.ఈ ప్రమాదంపై బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి సమాజానికి ముప్పు

### సంబంధిత కరపత్రాలు విడుదల



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దీన్ని తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషించాలని ఎస్సై తిరుపాల్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు యూటిఎఫ్ రూపొందించిన సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ వీటి బారిన పడకుండా భవిష్యత్‌ని రక్షించుకునేందుకు సామాజిక ఉద్యమం ద్వారా యూటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయం అన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువత జీవితాల్లో చీకటిని నింపి నాశనం చేస్తోందన్నారు. అలాగే యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజు రోజుకు పెరిగి పోతుందన్నారు. చాటుమాటున సాగిన గంజాయి ప్రయాణం, ప్రస్తుతం పాఠశాల పరిసరాల్లోకీ వచ్చి చేరిందన్నారు. గంజాయి నిరోధానికి పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు రమణ, కార్యదర్శి సుదర్శన్, చక్రాయపేట కన్వీనర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో ఇష్టానుసారంగా ఫ్లెక్సీల ఏర్పాటు

### నిబంధనలు గాలికొదిలేసిన నిర్వాహకులు

### పట్టించుకోని అధికారులు.. పెరుగుతున్న ప్రమాదాలు




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట పట్టణంలో ఫ్లెక్సీలు, కటౌట్ల ఏర్పాటు వ్యవహారం పూర్తిగా గాడి తప్పుతోంది. నిబంధనల ప్రకారం ఫ్లెక్సీలు లేదా కటౌట్లను ఏర్పాటు చేయాలనుకునే వారు ముందుగా స్థలాన్ని గుర్తించి, గ్రామపంచా యతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అధికారులు స్థల పరిస్థి తులు, రహదారి భద్రత, ప్రజలకు ఇబ్బందులు కలగనున్నాయా అనే అంశా లను పరిశీలించిన తర్వాతే అనుమతి ఇవ్వాలి లేదా తిరస్కరించాలి.కానీ ఖాజీ పేటలో ఈ విధానం ఎక్కడా అమలు కావడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అనుమతులు లేకుండానే ప్రధాన రహదారి వెంట, కూడళ్ల వద్ద, విద్యుత్ స్తంభాల మధ్య ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. గాలికి అవి అటు ఇటు ఊగుతూ రహదారులపై పడిపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికే ఫ్లెక్సీల వల్ల నాలుగు బైక్ యాక్సిడెంట్లు జరిగి ప్రమాదాల బారిన పడిన కూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫ్లెక్సీ ఏర్పాటు చేయడానికి స్పష్టమైన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రజలు గానీ, నాయకులు గానీ ఆసక్తి చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి తీసుకోవాలనే అవగాహన లేకపోవడ మా? లేక 'మన ప్రభుత్వమే.. మన అధికారులే.. ఎవరు ఏమంటారు' అనే నిర్లక్ష్య భావనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రేపు ఎప్పుడైనా ఫ్లెక్సీల వల్ల జరగరాని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారన్న అంశంపై కూ డా ఎలాంటి ఆలోచన లేకపోవడం శోచనీయం. అటువంటి సంఘటన జరిగితే అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందేనని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.




# ప్రతి గ్రామంలో గోకులం షెడ్లను నిర్మిస్తాం

### పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గోకులం షెడ్లను నిర్మిస్తామని పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అలియాస్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం తొండూరు మండల పరిధిలోని బలిజ పల్లె గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ బిటెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి) తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సంయుక్తంగా గోకులం షెడ్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బిటెక్ రవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ మౌలిక సదుపాయాలను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా పశుపోషకులకు, రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేస్తూ ఈ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షమానికి పెద్దపీట వేస్తోందని, రానున్న రోజుల్లో పులివెందుల




తాలూకాలోని ప్రతి గ్రామంలోనూ ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో తొండూరు మండల టిడిపి ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు, ఉపాధి హామీ అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయలసీమకు అన్యాయం చేస్తున్న గురు శిష్యులు

### జన్మనిచ్చిన రాయలసీమకి చంద్రబాబు వెన్నుపోటు -విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు

**పులివెందుల,మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురు శిష్యులు ఇద్దరు రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని జన్మనిచ్చిన రాయలసీమకే చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తున్నారని రాష్ట్ర నూరు భాష సంఘం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఓతూర్ రసూల్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అజ్జుగుట్ట భాస్కర్ రెడ్డి లు అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మనిచ్చిన నేలపట్ల కృతజ్ఞత చూపాల్సిన చంద్రబాబు అదే నేలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు పట్టించుకోకుండా సీమ ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి ఆయన తీసుకున్న నిర్ణయాల పట్ల రాష్ట్రవ్యాప్తంగా విమర్శలకు దారి తీస్తున్నాయన్నారు రాయలసీమకు కృష్ణ జిల్లాలను పరిగెత్తించి కలల సహకారం చేసింది అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనే విషయాన్ని సీమ ప్రజలు మర్చిపోలేరు అన్నారు రాయలసీమ అభివృద్ధి అంటే నీరు నీరు అంటే ప్రాజెక్టులు అన్న దూర దృష్టితో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచించి రాయలసీమ భవిష్యత్తు నీటి అవసరాలను మూడు దశాబ్దాల క్రితమే అంచనా వేసిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైయస్ ముఖ్యమంత్రి అన్న తర్వాత 11 టీఎంసీల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను సుమారు 44000 పెంచడం జరిగిందన్నారు గండికోట ప్రాజెక్టుకు నీరు తెప్పించడం అసాధ్యమన్న భావన చేరవేసి సుసాధ్యం చేసి చూపించారన్నారు. రాయలసీమలో గాని ఆంధ్రాలో కానీ ఒక్క ప్రాజెక్టు పై సంవత్సరంలో నేను పూర్తి చేశారని చెప్పే ధైర్యం మీకు ఉండాలని వారు ప్రశ్నించారు.. ఎయిమ్స్ ఆసుపత్రి విభజన హామీలలో అనంతపురం వచ్చి ఉంటే దానిని మంగళగిరి కి తరలించి సీమకు ద్రోహం చేసింది చంద్రబాబునాయుడు కాదని ప్రశ్నించారు. హైకోర్టు ఏర్పాటు చేయకుండా శ్రీ బాగ్ ఒప్పందంలో గౌరవించని నేతగా మిగిలిపోయింది చంద్రబాబు అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు రాయలసీమలో నేను పుట్టాను అది గొప్పలు చెప్పడం కాదు సీమకు ఇంతవరకు నువ్వు ఏం చేశావు చెప్పాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లాల వాటా 811 టిఎంసిలు తెలంగాణ రాష్ట్ర విడిపోయిన తర్వాత నీటి పంపకాలు జరిగాయన్నారు




ఆంధ్రప్రదేశ్ వాటా 512 టీఎంసీలు తెలంగాణ వాటా 299 టీఎంసీలు నిర్వహించింది. కేంద్రం మరలా జోక్యం చేసుకొని నీటి పంపకాలు సరిచేయాలనీ నిర్ణయించింది ఒకసారి నీటి వాటాలు నిర్మించిన తర్వాత తిరిగి మరల వాటాలను పంపకం అనేది జరపకూడదు భాగస్వామిగా ఉంటూ కేంద్రానికి మీరు చాలా ఎందుకు ఇవ్వలేకపోయారని వారు ప్రశ్నించారు. 2023వ సంవత్సరంలో హంద్రీనీవా ద్వారా కుప్పంకు కృష్ణాజలాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో తెప్పించడం జరిగిందన్నారు.. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకోవడం న్యాయమాని వారు ప్రశ్నించారు తెలంగాణ అసెంబ్లీ సాక్షగా రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి రాయలసీమ పథకాన్ని రద్దు చేయించాను అని చెప్పారు మీరు స్వయంగా ఇంతవరకు ప్రకటన ఖండించలేదన్నారు. ఇప్పటికైనా రాయలసీమ రైతుల పరిస్థితులు అర్థం చేసుకొని సుప్రీంకోర్టు లేదా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి తిరిగి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని రాయలసీమ రైతులు కోరుతున్నారన్నారు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపేస్తే రాయలసీమకు చాలా నష్టం జరుగుతుందని గ్నుడు నీళ్లకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ టిడిపి నాయకులు గ్రీన్ ట్రిబ్యునల్ ఆశ్రయించి కేసు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపేయడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సర్వోత్తమ్ రెడ్డి రజాక్ రామ మునిరెడ్డి, కనక చంద్రమౌళి షబ్బీర్ గంగరాజు రాజా.. జై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి

కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి మరియు నసంతపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం, సరస్వతి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన, రసాయనక ఎరువుల యాజమాన్యం, పురుగు మందుల వాడకాలను గూర్చి అవగాహన కల్పించారు. మట్టి పరీక్షలను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రైతులు తమ పొలాలలో తప్పనిసరిగా నిర్వహించాలని, మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని రైతులకు తెలియజేశారు. మట్టి పరీక్షలు ఏ విధంగా సేకరించాలనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. సూక్ష్మ పోషకాల ఆవశ్యకతను వాటి లోప లక్షణాలు, చేపట్టవలసిన జాగ్రత్తలను తెలిపారు. జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటివి దుక్కి లో వాడటం వలన తెగుళ్ల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాల పంట సాగులో రసం




పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుటకు జిగురు అట్టలను ఎకరానికి 20 చొప్పున వాడాలని అదేవిధంగా పక్షిస్తా వరాల ఏర్పాటు, లింగాకర్షక బుట్టలను ఎకరానికి నాలుగు నుంచి 8 చొప్పున వాడినట్లయితే లద్దె పురుగు, పచ్చ శనగ పురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలియజేశారు. కంచ పంటను, అంతర పంటల సాగు, పంట మార్పిడి వలన రైతులకు మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. రబీ లో సాగు చేసే పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని రైతులకు సూచించారు.

## రాయలసీమ ద్రోహి సిఎం చంద్రబాబు

### - సస్యశ్యామలం చేయాలనేది వైఎస్ జగన్ కల
### - వైఎస్ఆర్సీపి కార్యదర్శి పోలేపల్లి గణేష్



వేంపల్లె మేజర్‌న్యూస్: రాయలసీమ ద్రోహి ఏపి సిఎం చంద్రబాబు అని వైఎస్ఆర్సీపి వేంపల్లె మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2020లో రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని సిఎం చంద్రబాబు పక్కకు నెట్టారని, ఆ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వదిలేశారని మండిపడ్డారు. మాజీ సిఎం వైఎస్ జగన్ రాయలసీమ అభివృద్ధికి, నీటి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తే, సిఎం చంద్రబాబు ఎంతసేపు రాజకీయాలకే ప్రాముఖ్యత ఇస్తారన్నారు. చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ కొత్తగా ఒక్క ఇరిగేషన్ స్కీం కూడా తీసుకురాలేదని, ఉన్న ప్రాజెక్ట్ లను కూడా పూర్తి చేయలేక విఫలం చెందారన్నారు. అలాగే ఎన్నికల ముందు హామీలు చెప్పడం, అధికారంలోకి వచ్చాక ఆ హామీలు అమలుపై అరకొర నెరవేర్చడం పరిపాటిగా మారిందన్నారు. అంతేకాకుండా పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారని, ఏ రూపంలో కూడా వీరికి సాయం అందడం లేదన్నారు. ఇలాంటి తరుణంలో రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పక్కన పెట్టడం శోచనీయం అన్నారు.

## మహిళల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### ఎస్ఎస్‌జి సంఘ మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ చేసిన పీడి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని డి ఆర్ డి ఏ పి డి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎస్ హెచ్ జి సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ చేశారు. 100 యూనిట్లకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు ఒక్కో యూనిట్ 8 పెట్టలు మూడు పుంజులను అందజేశారు. వీటి విలువ 3100 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. పంపిణీ చేసే పెరటి కోళ్లు చెప్పిన దానికన్నా ఎక్కువ తూకం రావడంతో సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఎస్ హెచ్ జి సంఘాల అభివృద్ధి కోసం రుణాలు మంజూరు చేయడమే కాకుండా పలు విధాలుగా ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. పెరటి కోళ్ల పంపిణీ పిడి, దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ తో కలసి మహిళలకు పెరటి కోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం గంగార్జున ఏపిఎం నాగరాజు రావు సీసీలు శ్రీనివాసులు, రెడ్డమ్మ, పేరయ్య, వివో ఏలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలి

### రిటైర్డ్ ప్రొఫెసర్ యశోద రావు సూచనలు - జూనియర్ కళాశాల విద్యార్థినులకు అవగాహన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి,పరీక్షలపైన మనసు నిమగ్నం చేయడానికి మంచి ఆహారపు అలవాట్లు వ్యాయామం మరియు చక్కటి ధ్యానము ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చుని రిటైర్డ్ ప్రొఫెసర్ యశోద రావు విద్యార్థులకు చక్కటి సూచనలు చేయడమే కాకుండా పరీక్షల సమయంలో ఎలాంటి విధివిధానాలను పాటించాలో తెలియజేశారు. మరో ముఖ్యఅతిథి భ్రమరాంబ విద్యార్థులకు భవిష్యత్తులో వ్యాపారానికి,ఉద్యోగానికి కుటీర పరిశ్రమల స్థాపనకుగాని స్వయం ఉపాధి పథకాలకు సూచనలు ఇవ్వడం,సహాయ సహకారలు అందించడం చేస్తానని తెలిపారు.ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ఇంటర్ పరీక్షలు,పాటించాల్సిన జాగ్రత్తలు మంచి మార్కులు సాధన విధానాలు,కళాశాల ఫలితాలు తెలిపారు.సీనియర్ అధ్యాపకులు శివపర్వతి దేవి మంచి అలవాట్లు,మార్గదర్శకాలు తెలిపారు.తెలుగు అధ్యాపకులు సాయి శంకర్ రెడ్డి ధ్యానవిధానాలు తెలిపి విద్యార్థుల చేత చేయించారు.ఇందులో భాగంగా యశోద,భ్రమరాంబలను శాలువాతో శ్రీదేవి మేడం,శివపార్వతి,ప్రిన్సిపాల్ సత్కరించారు.

## ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొన్న విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులు

**మదనపల్లె :** అన్నమయ్య జిల్లా మదనపల్లి ట్రాఫిక్ పోలీసు వారి ఆధ్వర్యంలో బుధవారం హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి ఎస్పీ ధీరజ్ కును బిల్లి హాజరయ్యారు.విశ్వం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని దిగ్విజయం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ రెండు చక్రాల వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉంది.రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాల్లో అధిక శాతం తల గాయాల వల్లనే జరుగుతున్నాయని,సరైన ప్రమాణాలతో తయారు చేసిన హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయమైన గాయాల నుంచి రక్షణ పొందవచ్చునన్నారు.విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మిస్టర్ అర్షద్ అలీ పిలుపు మేరకు విద్యార్థులు అందరూ పాల్గొనడం హర్షణీయం.హెల్మెట్ కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాదు,అది మన జీవిత భద్రతకు సంబంధించిన బాధ్యత.చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు.హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలపై పడే దెబ్బ తీవ్రత తగ్గి,ప్రాణనష్టం నివారించవచ్చు.ప్రత్యేకంగా యువత,విద్యార్థులు,ఉద్యోగులు హెల్మెట్



వినియోగంపై అవగాహన పెంచుకోవాలి.డ్రైవర్ మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ – నా భద్రత,నా బాధ్యత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి,సురక్షత ప్రయాణానికి తోడ్పడాలనే అంశాలపై ఈ ర్యాలీలు అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో ఫోర్డ్ స్వచ్ఛంధ సేవా సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ,సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో ఆరు పంచాయతీలు క్లీన్ చిట్-రికవరీ లోగంగిరెడ్డిపల్లి టాప్

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ పై జరిగిన సామాజిక తనిఖీలో రూ 78వేలు రికవరీకి జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ పనుల పై బహిరంగ విచారణ సభ జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 21 పంచాయతీలకు సంబంధించి జరిగిన ఉపాధి పనులపై పంచాయతీల వారీగా విచారణ జరిపారు. మండలంలో అత్యధికంగా గంగిరెడ్డిపల్లి పంచాయతీలో ఉపాధి హామీ బిల్లులు ఉద్యోగులకు చేసి నిధులు దుర్వినియోగం జరిగినట్లు విచారణలో వెల్లడైంది.ఇందుకు సంబంధించి రూ41,834, వెయ్యి అపరాధ రుసుము పీ.డీ రికవరీకి ఆదేశించారు. పలు పంచాయతీలలో ఉపాధి హామీలో నాటిన మొక్కలు చనిపోవడంతో పీ డీ మందలించి వెంటనే మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఉపాధి అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయకపోవడంపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేసి సర్వర్ క్యాప్సల్ చేయాలని సూచించారు. పలు ఉపాధి పనులకు సంబంధించి రికవరీలతో బాటు అపరాధ రుసుము చెల్లించాలని ఆదేశించారు. కాగా మండలంలో ఆర్ఎన్ తాండ, కొటాల, కన్నె మడుగు, మర్రిమాకులపల్లి, ఎద్దులవారిపల్లి, కోటకొండ, పంచాయతీలలో ఉపాధి హామీ పనులు నిర్వహణ, బిల్లుల చెల్లింపు, మొక్కల పెంపకం తదితర అంశాలపై ఎలాంటి ఆరోపణలు



రాకపోవడం పై వారిని అభినందించారు. భవిష్యత్తులో వీబిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి ద్వారా నూతన ఒరవడి సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి నందకుమార్ రెడ్డి, అంబుడ్స్ మెన్ శ్రీరాములు, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్,ఎస్ ఆర్ పి సూర్య చక్ర, తిరుమలేష్, ఏపీవో అంజనప్ప, పి ఆర్ ఏ ఈ రమణ, కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, ఆయేషా,టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జడ్పిటిసి రామచంద్ర, టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, రామాంజులు, ఈసీలు మహేష్, రామన్న, టి ఏ లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## కృష్ణా నీళ్లు పులివెందులకు తెచ్చిన ఘనత వైయస్ కుటుంబానిదే

### పులివెందులను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే - వరప్రసాద్, చిన్నప్ప , మా కౌన్సిలర్ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు

పులివెందుల మేజర్ న్యూస్: వైఎస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత మా నాయకులది, కరోనా సమయం లోకూడా ప్రతి కుటుంబానికి మంచి చేసిన ఘనత మా నాయకులది, కౌన్సిలర్లది కేవలం మాటలు తప్ప ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు ఒక్కటంటే ఒక్కటి కూడా జరగలేదు ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధిని అవహేళన గా బాడీ షేమింగ్ చేయడం మీ సంస్కారానికి నిదర్శనం ప్రెస్ మీట్ మాట్లాడటం కాదు రాజకీయ నాయకులకు హుందాతనం గా ఉండాలి నోరు అదుపులో పెట్టుకోవాల్సింది మేము కాదు, సంస్కారంతో మాట్లాడటం నేర్చుకోవాలి కొంతమంది మా పార్టీ నుంచి మీ కండువా కప్పుకున్న వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్ప ప్రజల అవసరాల కోసం ఏనాడూ మా నాయకుడిని అడిగినది లేదు అని సాక్షత్తు పులివెందుల రూరల్ మండల ప్రజలే వాస్తవాలు చెబుతున్నారు ఇవన్నీ కాదని రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్ తరాల కోసం సీమలో ఉన్న వైసీపీ ప్రజా ప్రతినిధులంతా పోరాటం చేస్తుంటే ఇంత పెద్ద సమస్య గాలికి వదిలేసి టీడీపీ నాయకులు మాత్రం నీచ రాజకీయాలు చేస్తున్నారు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు పులివెందుల టీడీపీ నేతలకు ఒక్కటే చెప్తున్నాం, నిన్న మా నాయకులు అడిగిన 4 ప్రశ్నలకు దైవసాక్షగా ప్రమాణం చేసి సూటిగా సమాధానం చెప్పింది లేదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి విద్యార్థులు రైతులు, మహిళలు,



ఉద్యోగులకు ఏ ఒక్కరికి మేలు జరగలేదు ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారు ఇకపోతే వృద్ధులకు వితంతువులకు ఒక్కటంటే ఒక్కటి కూడా క్రొత్త పెన్షన్ మంజూరు చేయకపోగా ఉన్న పెన్షన్ లను రద్దు చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వం దే అని పేర్కొన్నారు మీరు జరిపే జూదం మట్కా గ్యాంబ్లింగ్ గురించి సాక్షత్తు మీ ఇంచార్జి మంత్రి గారే ఆగ్రహం వ్యక్తం చేయడం సిగ్గుచేటు అని వారన్నారు పులివెందుల ను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానికే దక్కుతుంది, 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి పులివెందుల ప్రజల కోసం ఒక్క రూపాయి ఫండ్ కూడా చంద్రబాబు ఇచ్చింది లేదు, మునిసిపల్ కౌన్సిల్ ద్వారా మున్సిపాలిటీ లో బోర్లు వేసి అవి కూడా మీ ఖాతా లో వేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి,తుమ్మలపల్లి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు సుంకర రవి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు విజయ్, నియోజకవర్గ బీసీ కన్వీనర్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నూతన పాస్ బుక్కులు సద్వినియోగం చేసుకోండి... ఎమ్మార్వో శ్రీనివాసులు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి సచివాలయంలో బుధవారం నూతన పట్టాదారు పాసుబుక్కులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పట్టాదారు పాసుబుక్కులు పొంది తద్వారా అన్ని రకాల సౌకర్యాలు పొందాలని తాసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. గత రిసర్వేలో జరిగిన పొరపాట్లను రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాస్ బుక్కులు ఎలాంటి సమస్యలు లేకుండా రూపొందించినట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్,అధికార పార్టీ నాయకులు రైతులకు పాసుబుక్కుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రభాకర్, టిడిపి నాయకులు కాలా



నారాయణ, మీసాల భాస్కర్ నాయుడు, గంగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి,చంద్ర నాయుడు, పెద్ద వీరభద్ర, మధు, వీఆర్ఏలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, బాబు, జగన్ రాయలసీమ ద్రోహులు

### ఏపిసిసి నేత డా. నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రధాని మోడీ, ఏపి సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ రాయలసీమ ద్రోహులని ఏపిసిసి నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వీరి ఇరువురు పార్టీల నేతలు పరస్పరం పొగడ్తలు, విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. గత పదకొండు ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నారని, రాష్ట్రానికి అనేక అన్యాయాలు జరిగాయన్నారు. సంజీవిని ప్రత్యేకహెూదా అమలు, రాజధాని, హైకోర్టు ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కూడా ఇవ్వలేదన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని, దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణం చేయలేదన్నారు. అలాగే కాంగ్రెస్ హయాంలో నూతన రైల్వేమార్గం మంజూరు చేసి, పెండ్లిమర్రి వరకు నిర్మాణం పూర్తి చేసిందని తర్వాత పనులు ఆగిపోయినట్లు వెల్లడించారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ సాగునీటి ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇలా ఉంటే కొత్త ప్రాజెక్టులు చేపడుతామనడం హాస్యాస్పదమన్నారు. వీటి నిర్మాణాలు పూర్తి చేసి, ఆతర్వాత కొత్త ప్రాజెక్టులపై ఆలోచించడం మంచిదని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ కేడీసీస్ బ్యాంకు వద్ద రిలే నిరాహార దీక్షలో భాగంగా మూడో రోజు దీక్ష చేపట్టారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత సంఘాల చేరిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రభుత్వం భక్తుడు చేస్తామని వారు స్పష్టం చేశారు.

## పార్నపల్లి గ్రామంలో భాగవత సప్తాహ పఠనం వైభవంగా ముగింపు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో ఏటి గడ్డన వెలసిన శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో బుధవారం భాగవత సప్తాహ పఠనం భక్తుల మధ్య ఘనంగా ముగిసింది. దంతలపల్లె గ్రామ భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో, దాతల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఏడు రోజుల పాటు నిరంతరంగా నిర్వహించిన భాగవత పఠన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సమాజ పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించింది. భాగవత పండితులు ఏడు రోజుల పాటు భక్తి, శ్రద్ధలతో ప్రవచనాలు అందించి కార్యక్రమాన్ని మరింత సార్థకంగా నిలిపారని నిర్వాహకులు కొనియాడారు. అనంతరం మహిళల చేత ఆలయం చుట్టూ కలశ ప్రదర్శన నిర్వహించగా, ఓం నమో భగవతే వాసుదేవాయ నామస్మరణలతో పరిసరాలు మార్మోగాయి. చివరిగా కలశ జలంతో తీర్థప్రసాద వితరణ జరిపి భాగవత సప్తాహ పఠనానికి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో భాగవత భక్త సమాజం అధ్యక్షులు కర్ణరామ కంచిరెడ్డి, ఉపాధ్యక్షులు నరేంద్ర నాయుడు, సుధాకర్ నాయుడు, నిర్వాహకులు డి.కొండయ్య, అర్చకులు రమణ, నాగభూషణం, రామకృష్ణాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా మండలం అమరగంపల్లె గ్రామ పరిధిలోని బాలమ్మ సత్రంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ అమితా రెడ్డి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 70 మంది వృద్ధులు మరియు మానసిక వికలాంగులకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి,చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి పర్యవేక్షంచారు. ఈ శిబిరంలో బ్రయాన్స్ హాస్పిటల్ వైద్య బృందంతో పాటు మదర్ థెరెసా ఫౌండేషన్ వాలంటీర్లు భాష అస్లాం, మురళి, నవీన్, ప్రశాంత్, సాగర్, ప్రశాంత్ ప్రేమ్, సలీం తదితరులు పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా బాలమ్మ సత్రం నిర్వాహకురాలు సిస్టర్ జోసిఫర్ మదర్ థెరెసా ఫౌండేషన్‌కు, వైద్య బృందానికి, వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలు, వృద్ధులు, వికలాంగులకు నిరంతరం సేవలందించడమే లక్ష్యంగా మదర్ థెరెసా ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజల నుండి విశేష ప్రశంసలు అందుకుంది.

## ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయనందుకు 2వ రోజు నరసన కార్యక్రమం చేపట్టిన ఆర్టీసీ ఉద్యోగులు



మైదుకూరు మేజర్‌న్యూస్: కేంద్ర కార్యాలయం జారీ చేసిన ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయనందుకు నిరసనగా మైదుకూరు ఆర్టిసి గేటు ముందర 2వ రోజు నిరసన తెలియజేసిన ఆర్టీసీ ఉద్యోగులు, జోన్ వ్యాప్తంగా జరుగు ధర్నా కార్యక్రమములో భాగంగా డిపో నందు జరిగిన కార్యక్రమంలో డిపో సెక్రటరీ రాయుడు, అధ్యక్షులు రాజు, గ్యారేజ్ సెక్రటరీ రాయుడు, ట్రెజరర్ రాయుడు, డెలిగేట్ నరసింహులు, ఉద్యో గులు మాట్లాడుతూ జి..వో నెంబర్ 50 మరియు 51 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి 01.01.2020 నుండి ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న హక్కులు గాని, సౌకర్యాలు గాని ఆర్టీసీ ఉద్యోగులకు కల్పించడానికి ఆర్టీసీ అధికారులు నిరాకరించున్నారని గత 40 సంవత్సరములుగా కొందరు ఆర్టీసీ అధికారులు సిబ్బంది పైన కొనసాగించిన ధమనకాండను, నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంజనమ్మ, పోతులూరయ్య, యం. వి. రావు, బాలరాజు,యం. ఉత్తమ్ రెడ్డి, అహమ్మద్, వై.రవి, జి.రెడ్డయ్య, యాసిన్, గంగాధర్, గురయ్యా, మూర్తి, బాలయ్య, యు. శివయ్య, రజాక్,యం.స్. రాయుడు, పి.స్.వాసులు, రామకృష్ణ, పి.వి.ఆంజనేయులు, సి.ఆర్. ఆంజనేయులు,_.వి.బి.రెడ్డి, పి.బి. రెడ్డి, జె.యస్. రావు,_.జె. కుమార్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులుగా దొమ్మర శ్రీనివాసులు నియామకం



**చెన్నూరు మేజర్ న్యూస్:** అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్( వెనుకబడిన తరగతుల జిల్లా ఉపాధ్యక్షులుగా చెన్నూరు మండలానికి చెందిన బిజెపి నాయకులు దొమ్మర శ్రీనివాసులును బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నియమించి నట్లు దొమ్మర శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సంచార జాతులు, వెనుకబడిన తరగతుల వారి అభ్యున్నతికి అభివృద్ధికి సామాజిక ఆర్థిక రాజకీయ పురోగతికి తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు గోపి శ్రీనివాసులకు,బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మావతి భాయ్ కి,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటరాముడు కు తనకు అన్ని విధాల సహకరించిన బిజెపి నాయకులు,కార్యకర్తలు అందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్,అశోక్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెదకూడాల గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పెదకూడాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవ రోజు బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారులతో రైతులకు తగుచూచనలు వివరించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో నాల్గవ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లింగాల వైద్య అధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి, సి.హెచ్.ఓ రంగనాథ్, పి.హెచ్.ఎన్ కుసుమ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ అధికారి రమేష్ రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. పంటల్లో తెగులు, చీడ పురుగుల నివారణ, సేంద్రీయ వ్యవసాయంలో పాటించాల్సిన మెళుకువలపై రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా సేంద్రీయ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, ఎన్.వి. సుబ్బారెడ్డి, _. సుబ్బారెడ్డి, పీడీ డాక్టర్ రాజశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్, నాల్గవ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరు మండలం రామనపల్లి హరిజనవాడకు చెందిన మామిళ్లపల్లె లోకేష్ తండ్రి సుబ్బరాయుడు అల్లంఖాన్‌పల్లి సర్కిల్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా పెట్రోల్ బంకులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి లోకేష్ పెట్రోల్ బంక్ వద్దకు తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా కడప వైపు నుంచి వచ్చిన AP39 WF 9045 నెంబర్ గల టిప్పర్ లారీని దాని డ్రైవర్ అతి వేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి లోకేష్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లోకేష్‌కు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన పెట్రోల్ బంక్ సిబ్బంది వెంటనే లోకేష్‌ను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూల్‌కు రిఫర్ చేయగా, ప్రస్తుతం లోకేష్‌ను కర్నూల్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఈ ఘటనపై లోకేష్ తండ్రి సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ శివనాగిరెడ్డి




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ శివ నాగిరెడ్డి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ రాఘవ, విలేకర్ కేశవలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ శివనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిష్పక్షపాతంగా, వేగంగా వార్తలు అందిస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షంచారు, ప్రజలతో పాటు పోలీస్ శాఖకు సంబంధించిన సమాచారాన్ని సైతం బాధ్యతాయుతంగా ప్రచురిస్తున్న సూర్య దినపత్రిక సేవలు అభినందనీయమని తెలిపారు, భవిష్యత్తులోనూ నేటి దినపత్రిక సూర్య పత్రికా రంగంలో మరింత ప్రత్యేకత సంపాదించుకోవాలన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
గురువారం 08 జనవరి 2026

## అనారోగ్యంతో మెడికల్ షాప్ యజమాని మృతి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని పిటియం రోడ్డులో మాధురి మెడికల్ షాప్ యజమాని నంద్యాల హరికృష్ణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఉదయం ఏడు గంటలకు తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో భార్య ప్రభుత్వ ఆసుపత్రికి తీస్కుళ్ళింది. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు. భార్య ప్రతిమ సౌజన్యకుమారి (35), కుమార్తె సన్వి(13)కుమారుడు సామ్సన్ (11)ఉన్నారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు.

## విద్యార్థులకు పాల ఉత్పత్తులుతో ఆరోగ్యం



తంబళ్లపల్లె,, మేజర్న్యూస్: విద్యార్థులు ప్రతిరోజు పాలు తోబాటు పాల ఉత్పత్తులు తాగడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందగలరని శ్రీజ మరియు జైకా ప్రతినిధులు బాలకృష్ణ, చిట్టిబాబు, పి ఐ బి మనోజ్ కుమార్ సూచించారు. బుధవారం కస్తూరిబా బాలికల గురుకులంలో శ్రీజ, జైకా వారి సహకారంతో పాలు, పాల ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది.బాలికలకు ప్రతిరోజు పాలు తాగడం వల్ల ఒరిగే ప్రయోజనాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ శ్రీమతి,పీఈటి హంస వేణి, లక్ష్మదేవి, మరియు రాణి విద్యార్థులు శ్రీజ, జై కా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహ. మైనార్టీ అధ్యక్షుడు గఫూర్



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; జిల్లా ఇంచార్జ్ మంత్రి, సవితని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మండలఎస్.సి. సెల్ అధ్యక్షుడు వి. నరసింహ, కార్యదర్శి బి. గోవిందు, సభ్యులు పెద్ద సుబ్బయ్య, బి. వరకుమార్ గ్రామ సమస్యలు మంత్రి కి వివరించారు. తప్పకుండ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## మూర్ఛతో బురద మడిలో పడి వ్యక్తి మృతి

### మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కలకడ మేజర్ న్యూస్: మూర్ఛతో వరిమడికి నీరు పారించడానికి వెళ్లి బురద మడిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని నడిమిచెర్లలో జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యం. నరసింహులు నిర్మల దంపతులు వ్యవసాయ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వర్షాలకు బ్రాహ్మణ చెరువు నిండడంతో వరి సాగు చేశారు. పొలానికి నీరు పెట్టాలని మంగళవారం సాయంత్రం నరసింహులు 45 వరి మడి దగ్గరికి వెళ్లిన అతనికి మూర్ఛ వ్యాధి కనబడడంతో ప్రక్కనే ఉన్న బురద మడిలో పడి మృతి చెందగ బుధవారం బంధువులు గుర్తించారు. ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు సంతానం.

## బీటెక్ రవిని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

### నోరు అదుపులో పెట్టుకోండి మీ బండారాలు మొత్తం బయట పెడతాం



పులివెందుల మేజర్ న్యూస్ : "వారం రోజులు ప్రెస్ మీట్ లేటుగా ఇచ్చారని దానికి ఏదో పెద్ద విమర్శలు చేశారు మీరు. మా నాయకుడు అమిత్ షాతో ఉండేది మీకు తెలియదేమో, ఫొటోలు చూసినారు మేటర్ చూసినారు అన్నీ చూసినారు. అది కూడా విమర్శించాలని మీరు చాలా ప్రయత్నం చేసినారు కానీ మీ కేసుల వల్ల భయపడి అమిత్ షా ముందు విమర్శించలేకుండా ఉన్నాడు. ఇట్లాంటివి కూడా రాజకీయాల్లో వాడుకుని బతుకుతున్నారంటే అది మీ కర్మ అని టిడిపి నాయకులు అన్నారు. "యర్రబల్లె చెరువు నీళ్ల గురించి నేను ఆ పార్టీలో పనిచేసినప్పుడు చాలాసార్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎంపీ ని అడిగినాము. ఈ ప్రాంతం మంచి రైతులు ఉండే ప్రాంతం. 2000-3000 బోర్లు ఉండే రైతు ఏరియాలోనే ఇన్ని సార్లు అడిగితే ఎర్రబెల్లి చెరువుకు నీళ్లు ఇవ్వలేకపోయినారు అని ఎర్రబెల్లి కొత్తపల్లి టిడిపి నాయకుడు పుష్ప నాథ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే పైప్ లైన్ వేసి పూర్తి చేశారు. రవి అన్నను ఒకసారి అడిగితే జెడ్పీటీసీ ఎన్నికల్లో సహాయం చేయండి నేను నీళ్లు తీసుకువస్తా అని చెప్పి, చెప్పిన మాట ప్రకారం ఆయన నీళ్లు ఇవ్వడం జరిగింది." "మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మా నాయకుడిని పర్సనల్ గా మాట్లాడుతున్నారు. పర్సనల్ గా వెళ్తే మా దగ్గర చాలా ఉన్నాయి. పర్సనల్ గా తీసుకుంటే రేపు వచ్చే ప్రెస్ మీట్ లో మీ విషయాలు బయటపెట్టాల్సి వస్తుంది. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు మానుకోండి." వారు పేర్కొన్నారు గ్యాంబ్లింగ్, మట్కా గురించి గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎవరి ఇంట్లో ఏం జరిగిందో అందరికీ తెలుసు. వైఎస్ మధుసూదన్ రెడ్డి , దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఐదేసి ఎకరాల భూమి ఎట్లా ఇచ్చినారు? దీనికి మీరు సమాధానం చెప్పాలి. రేషన్ బియ్యం విషయంలో మీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఏం చేశారో అందరికీ తెలుసు అని అన్నారు. "మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ బీటెక్ రవి ని బోగస్ రవి అని అవాకులు చవాకులు పేలితే సహించం. మీ పక్కన కూర్చున్న చిన్నప్ప అధికారాన్ని అడ్డం పెట్టుకుని వాటర్ ప్లాంట్ లో దౌర్జన్యం చేయలేదా? గతంలో బూతు ఫిలిం సీడీలు అమ్ముకుంటూ దొరికిన చరిత్ర మీ పక్కన ఉన్న వాళ్లది. సాక్షలో లేనిపోనివి రాసి మాపై నిందలు వేస్తే సహించేది లేదని వారన్నారు. "వైసీపీ ప్రెస్ మీట్ లో చేసిన ఆరోపణలు గమనించాలి. మీ నామినేటెడ్ కౌన్సిలర్ల మీద డకాయిట్ కేసులు ఉన్నాయి. బీటెక్ రవి కి దొంగ సర్టిఫికెట్లు తీసుకోవాల్సిన అవసరం లేదు. పులివెందులలో వేల కోట్లతో పనులు చేశామంటున్నారు, ఎక్కడ జరిగినాయి? మీ కార్యకర్తలకు 7 శాతం కమిషన్లు తీసుకుని ఇచ్చారు. ఆ కమిషన్లు కూడా మీ ఇంటికే వెళ్లాయి అని అన్నారు "హౌసింగ్ గురించి మాట్లాడుతున్నారు. మీరు నాసిరకంగా చేసిన పనుల వల్ల, మీ ఎమ్మెల్యేకు ఎక్స్ట్రా డబ్బులు ఇవ్వడం వల్ల పనులు నిలిచిపోయాయి. మీ ఎమ్మెల్యే గవర్నమెంట్ పోయిన వెంటనే వందల కోట్ల సామాగ్రిని తీసుకుపోయారు. బీటెక్ రవి తన సొంత నిధులు పెట్టి రైతులకు సహాయం చేస్తున్నారు. అవినీతి రాజకీయాలు మానుకోండి. పద్ధతిగా మాట్లాడితే సమాధానం చెప్తాము లేదంటే మీ బతుకులన్నీ బయటపెడతాం."అని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మహబూబ్ బాషా మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ పుష్ప నాథ్ రెడ్డి నల్లగారి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మద్దతునివ్వండి

### మదనపల్లి బార్ అసోసియేషన్ ని కోరిన భరత్ సురేందర్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఏపీ హైకోర్టు అడ్వకేట్ భరత్ సురేందర్ రెడ్డి వేలూరి మరియు హైకోర్టు అడ్వకేట్ జహీరుద్దీన్,సయ్యద్,రవి కిషోర్,కే.థమస్,రాజకుమార్అనేవారు ఆయనతో కలిసి మదనపల్లి న్యాయవాదుల అధ్యక్షలు అమర్నాథ్ రెడ్డిని ఆయనతోపాటు సీనియర్ మరియు జూనియర్ లాయర్లను కలిశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ భరత్ సురేందర్ రెడ్డి వేలూరి మాట్లాడుతూ పారదర్శకత సంక్షమం ఐక్యత అనే స్పష్టమైన దారిని కథతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారన్నారు.రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను ఆయన విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా తాను కౌన్సిలిగ్ సభ్యుడిగా ఎన్నికైతే న్యాయవాదుల సంక్షమాన్ని ప్రధానంగా అజెండాగా తీసుకొని పనిచేస్తానన్నారు.అంతేకాకుండా ప్రస్తుతం ఉన్నటువంటి వెల్ఫేర్ ఫండ్స్ రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా బార్ కౌన్సిల్ స్థాయిలో యువ న్యాయవాదులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి తరగతులు నిర్వహిస్తామన్నారు.ప్రతి న్యాయవాదికి ప్రయోజనం చేకూరేలా హెల్త్ స్కీమ్ అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.అంతే కాకుండా 35 సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల వయస్సు గల న్యాయవాదులకు వెల్ఫేర్ పథకాలలో అవకాశం కల్పించాలా ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్కుళ్లి పరిష్కార మార్గాలను చూపడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా తమ తండ్రి స్వర్గీయులు శ్రీనివాస్ రెడ్డి కూడా గతంలో న్యాయవాదులకు వారి సంక్షమం కొరకు ఎంతో కృషి చేశారని జరగబోయే ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును వేసి తనను గెలిపించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉత్తన్న,రాజా,గణపతి,జి.శ్రీనివాసులు,హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమైన ఇస్తిమా

### ప్రార్థనలలో పాల్గొన్న వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





రామసముద్రం,మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక వేడుక అయిన ఇస్తిమా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మత పెద్దలు ఇచ్చే అమూల్యమైన వచనాలు స్వీకరించడం ప్రతి ముస్లిం కర్తవ్యమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.అబశ్రీశ్రీమదనపల్లె నియోజకవర్గం రామసముద్రంలో బుధవారం,గురువారం ఇస్తిమా జరుగుతుంది.రామసముద్రం మత పెద్దలు,స్థానిక ముస్లింలఅబశ్రీశ్రీ ఆహ్వానం మేరకు నిసార్ అహ్మద్ ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.మత పెద్దలు ఇచ్చిన అమూల్యమైన మాటలు శ్రద్ధగా విన్నారు.నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం,పరోపకారం,ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన చేయడం అని వెల్లడించారు.ఇస్తిమాకు హజరైన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెద్దలు ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు.రెండవ రోజు గురువారం ముస్లింల క్రమశిక్షణతో ఇస్తిమాకు హజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అబశ్రీశ్రీమస్తాన్ సాబ్,జబీవుల్లా,సర్దార్,షంషీర్,బషీర్ వైస్ సర్పంచ్ టి.మస్తాన్, రియాజ్,సిరాజ్ బాషా,సయ్యద్ బాషా,జావేద్,చాంద్ బాషా,బాబా,బాబు,యూనస్,ఎన్.నవాజ్,ఇస్మాయిల్ భాయ్,సాదిఖ్ భాయ్,సాదిక్,జబివుల్లా,యాసిన్,కరీమ్ పాల్గొన్నారు.

## పీలేరులో విస్తృతంగా రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి టి. విజయ కుమారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ ఎంవీఐ కార్యాలయం నుంచి పీలేరు క్రాస్‌రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేశారు. ర్యాలీ సందర్భంగా అధికారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, అధిక వేగం అనేక ప్రమాదాలకు కారణమవుతుందని ప్రజలకు వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకమవుతుందని అధికారులు హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటిస్తేనే ప్రమాద రహిత ప్రయాణం సాధ్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది.

## కలసపాడులో మెగా క్రిట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన యస్.ఐ.సుభాన్



**కలసపాడు: మేజర్ న్యూస్:** కలసపాడు టౌన్ లో మెగా క్రిట్ టోర్నమెంట్ ను బుధవారం కలసపాడు యస్.ఐ.సుభాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సుబాన్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో క్రీడ ప్రాంగణ కమిటీ అధ్యక్షులు బుస్కె రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు, కలసపాడు తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బుస్కె శ్రవణ్ కుమార్ రెడ్డి, వై సి పి నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. యువత ఆసక్తి పెంచుకొని ప్రతి క్రీడను అశ్వాదించాలని శరీర దృఢత్వం పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు పాల్గొన్నారు.

## లోకో ఫైలెట్‌గా ఎంపికైన ఎగువ రామాపురం యువకుడు షేక్ , బాలాయపల్లి మొహమ్మద్ రసూల్



కలసపాడు మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రైల్వే ఫలితాల్లో " లోకో ఫైలెట్ " ఉద్యోగానికి కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామానికి చెందిన షేక్ , బాలాయపల్లి నాయబ్ రసూల్ కుమారుడు " షేక్ , బాలాయపల్లి మొహమ్మద్ రసూల్ " ఎంపిక అయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ప్రతి నిరుద్యోగ యువత కల దానిని చేరుకునేందుకుగాను వారు కష్టపడే శ్రమ అంతా ఇంతా కాదు , ప్రభుత్వ ఉద్యోగ సాధన కోసం ప్రత్యేక కోచింగ్ సైతం తీసుకుంటారు. ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకొని అహర్నిశలు కష్టపడిన కొంత మంది నిరుద్యోగులు ఉద్యోగం రాలేదు అని నిరాశకు లోనుఅవుతుంటారు. అలాంటి సంఘటనలు కూడా గతంలో తమకు కూడా చోటు చేసుకున్నాయనీ కానీ మనో ధైర్యాన్ని మించిన ధైర్యం మరొకటి లేదన్నారు . షేక్ బాలాయపల్లి మొహమ్మద్ రసూల్ ఎలాంటి కోచింగ్ లేకుండా ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం అయిన రైల్వే ఫలితాల్లో " లోకో ఫైలెట్ " ఉద్యోగం సాధించాడు. గతంలో బ్యాంకు పోటీ పరీక్షల్లో పాల్గొని చివరి వరకు ఇంటర్వ్యూ వరకు వెళ్లి కేవలం ఒక్క అర్ధ మార్కు తక్కువడంతో బ్యాంకు ఉద్యోగం కోల్పోయిన సంఘటనలు పలు మార్లు తమకు జరిగిన నిరాశకు లోనుకాకుండ ఉన్నాను అని వారు తెలిపారు

## వైయస్సార్‌సీపీ నేత రమణారెడ్డి (దక్కాన్ )మృతి - నివాళులర్పించిన రెడ్యం దంపతులు



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తోడల్లుడు, పార్టీ సీనియర్ నాయకులు ఇరగం రెడ్డి రమణారెడ్డి (56) అనారోగ్యంతో కన్నుమూశారు. వైయస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వారి సతీమణి రెడ్యం లక్ష్మ ప్రసన్న బుధవారం చిన్న శింగనపల్లె గ్రామంలోని రమణారెడ్డి నివాసానికి చేరుకున్నారు. ?రమణారెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన రెడ్యం దంపతులు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. అఖిల భారత రెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డికి రమణారెడ్డి బావ అవుతారు. ఈ సందర్భంగా రెడ్యం దంపతులు మాట్లాడుతూ రమణారెడ్డి తమకు సమీప బంధువని, మంచి వ్యక్తిత్వం కలిగిన ఆయన ఇంత చిన్న వయసులో మరణించడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## నిరుపేదలకు చట్టపరంగా భూమిని అందించటమే లక్ష్యం అని మరో మారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే పుట్టా



మైదుకూరు మేజర్ న్యూస్: కడప స్టేట్ గెస్ట్ హౌస్ నందు రెవిన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మంగారిమఠం మండలం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు ప్రక్రియ యొక్క పురోగతి మీద రెవిన్యూ అధికారులతో చర్చించారు. చాల రెవిన్యూ గ్రామాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని, దొంగ పత్రాలు సృష్టించి సాగులో ఉన్నారు అని, అలాంటి వారిని గుర్తించటం జరిగింది అని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం వలన భూమి లేని నిరుపేదలకు ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ భూమిని చట్టపరంగా పంచటమే తన లక్ష్యమని తెలిపారు. భూమి లేను నిరుపేదలను గుర్తించే ప్రక్రియ కూడా అతి త్వరలో గ్రామ సభలు మొదలు పెట్టి గుర్తించటం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో బద్వేల్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ చంద్ర మోహన్ , ఎమ్మార్వో కార్తీక్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా దర్బార్లో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మహిళలను మోసం చేసారన్నారు. ఉచిత బస్సు పెట్టి బస్సులలో సీట్లు లేక మహిళలు కొట్టు కుంటున్నారు. పోలీసులను సైతం తిడుతున్నారన్నారు. ప్రజల రక్షంచే పోలీసులకే రాష్ట్రంలో రక్షణ కరువైందన్నారు. కూటం సర్కార్ రాష్ట్ర అభివృద్ధి నీ పట్టించుకోలేదు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. దోచుకోవడం తప్ప టిడిపి నాయకులకు ఎటువంటి పని లేదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు పాలను గమనిస్తూనే ఉన్నారు రాబోవు రోజుల్లో గట్టి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు అనంతరం ప్రజా దర్బార్లో ప్రజా సమస్యల విని వాటి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల బీసీ సంఘం అధ్యక్షుడు కార్తీక్ సుంకర రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ తేదీలపై పురోహితుల రామ్ కుమార్ వర్మ స్పష్టత



లింగాల మేజర్ న్యూస్: మన హిందువులు అత్యంత ఆనందంగా ఆచరించే పండుగలలో సంక్రాంతి ప్రధానమైనది. సంక్రాంతి పండుగ రాగానే మహిళలు, పిల్లలు, పెద్దలు అంతా ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటారు. భోగి, సంక్రాంతి, కనుమగా మూడు రోజుల పాటు ఆనవాయితీగా నిర్వహించే ఈ పండుగను మకర సంక్రాంతిగా పిలుస్తారు. అయితే సంక్రాంతి పండుగ తేదీలపై చరవాణిల ద్వారా భిన్నమైన సమాచారం ప్రచారం అవుతుండటంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పురోహితులు, పంచాంగ జ్యోతిష్యులు రామ్ కుమార్ వర్మ పండుగ తేదీలపై స్పష్టత ఇచ్చారు. ఆయన వివరించిన మేరకు జనవరి 14వ తేదీ బుధవారం భోగి పండుగ. అదే రోజు రాత్రి 8 గంటల 45 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్రం రెండవ పాదంలో మకర సంక్రాంతి ప్రవేశిస్తుందని తెలిపారు. అందువల్ల జనవరి 15వ తేదీ గురువారం ఉదయం మకర సంక్రాంతి పండుగను ఆచరించాలన్నారు. మకర సంక్రాంతి రోజున పితృదేవతలకు తర్పణాలు, తిలోదకాలు, కుష్మాండ దానం (గుమ్మడికాయ దానం) చేయడం శుభప్రదమని పేర్కొన్నారు. అలాగే ఆ రోజు ద్వాదశి తిథి కావడం వల్ల విశేష పుణ్యఫలితాలు కలుగుతాయని ఆయన వివరించారు. అదేవిధంగా జనవరి 16వ తేదీ శుక్రవారం కనుమ పండుగను ఆచరించడం సర్వ శుభప్రదమని పురోహితులు తెలిపారు.

## ఎస్టీయు సేవలు ఎంతో అమూల్యమైనవి

### కలసపాడు ఎస్ఐ ఎమ్.సుభహాన్



కలసపాడు మేజర్ న్యూస్ : విద్యార్థుల కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎమ్.సుభహాన్ తెలిపారు. ఎస్టియు రూపొందించిన స్టడీ మెటీరియల్ ను మండలంలోని శంఖవరం,కేజీబీవీ,కలసపాడు బాయ్స్ మరియు గర్ల్స్, ఎగువరామాపురంల యందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యందు పదోతరగతి చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు _.వెంకటసుబ్బారెడ్డి,టి.గౌరీదేవిల సహకారంతో పంపిణీ చేయడం జరిగినది. పెండ్లిమర్రి దగ్గరలోని కేజీబీవీ స్కూల్ నందు జరిగిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పేరొంది మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులందరూ మంచి మార్కులతో పాసై పాఠశాలకు, తల్లిదండ్రులకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం మంచి కార్యక్రమం చేపట్టిన ఎస్టీయూ నాయకులను, సహకరించిన దాతలను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు రమణారెడ్డి, వెంకటరెడ్డి,సత్యనారాయణ,బాలరాజు నాయక్,స్పెషల్ ఆఫీసర్ రెడ్డి జ్యోతి,ప్రధానోపాధ్యాయులు రమణయ్య,మెర్సీ మాలిని,కృష్ణా నాయక్,శ్రీదేవి,దాతలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.